విలేకరులు కావలెను
పెన్ సత్తా తెలుగు దినపత్రిక
ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.
ఫోన్ నెం : 9885315759

RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు...

PEN SATTA Telugu Daily



సంపుటి : 3 | సంచిక : 340 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | శనివారం 2 మే 2026 | పేజీలు : 08 | వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool



## అలర్ట్..నేడు ఫోన్లలో బీప్ సౌండ్ వస్తే కంగారు పడకండి..

- ఉదయం 11:15 నుంచి 12:15 గంటల మధ్య మొబైల్స్‌కు పరీక్షా సందేశాలు
- జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ ఆధ్వర్యంలో ఈ ట్రయల్ రన్
- ఇది కేవలం పరీక్షేనని, ప్రజలు ఆందోళన చెందవద్దని అధికారుల సూచన
- విపత్తుల సమయంలో ప్రజలను అప్రమత్తం చేయడమే ఈ వ్యవస్థ లక్ష్యం

మీ మొబైల్ ఫోన్ ఒక్కసారిగా పెద్ద శబ్దంతో మోగుతూ, స్క్రీన్‌పై జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ ( నుండి ఏదైనా సందేశం కనిపిస్తే అస్సలు కంగారు పడకండి. అది ఎటువంటి ప్రమాద హెచ్చరిక కాదు,

- మిగతా2లో

## ఆర్టీసీ కార్మికులకు సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త



- ఆర్టీసీ కార్మికుల సమ్మె కాలానికి వేతనాలు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయం
- మూడు రోజుల సమ్మె కాలాన్ని రెగ్యులర్ డ్యూటీగా పరిగణిస్తామని వెల్లడి
- కార్మికులపై పెట్టిన పోలీసు కేసులను కూడా ఎత్తివేయాలని ఆదేశం
- వెంటనే చర్యలు తీసుకోవాలని రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్‌కు సీఎం సూచన
- వెయ్యి కొత్త ఎలక్ట్రిక్ బస్సులు కొనుగోలు చేయనున్నట్లు ప్రకటన

- మిగతా2లో

## ఎమ్మెల్యేల కంటే ప్రజలే ముఖ్యం..

### 22 నెలల్లో రూ.63 వేల కోట్లు పెన్షన్లకు ఖర్చు చేశాం

- మేడే సందర్భంగా పమిడిముక్కలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు
- కార్మికుల కోసం రాష్ట్రంలో 15 చోట్ల వసతులతో కూడిన లేబర్ అడ్డాలు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటన
- గత 22 నెలల్లోనే పింఛన్ల కోసం రూ.63 వేల కోట్లకు పైగా ఖర్చు చేశామని వెల్లడి
- పునరుద్ధరించిన కార్మిక సంక్షేమ పథకాలు, కొత్త ఈఎస్ఐ ఆసుపత్రుల నిర్మాణంపై హామీ
- ప్రజలతోనే తన నిబద్ధత అని, ఎమ్మెల్యేల పనితీరును సమీక్షిస్తానని స్పష్టీకరణ



అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా సీఎం చంద్రబాబు కార్మికులకు అండగా నిలుస్తూ కీలక ప్రకటన చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 15 ముఖ్య ప్రాంతాల్లో కార్మికుల కోసం ప్రత్యేకంగా 'లేబర్ అడ్డాలు' ఏర్పాటు చేయనున్నట్లు హామీ ఇచ్చారు. నేడు కృష్ణా జిల్లా పామర్రు నియోజకవర్గంలోని పమిడిముక్కలలో జరిగిన 'పేదల సేవలో' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ కార్మికులు, పరిశ్రమల యాజమాన్యాలకు 'శ్రమ శక్తి' పురస్కారాలను ప్రదానం చేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడుతూ...

- మిగతా2లో



## వైసీపీ హయాంలోనే ఎక్కువ సంక్షేమం జరిగిందని నిరూపించే దమ్ము జగన్ అండ్ కోకు ఉందా?

- కారకంపాడులో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్ నగదు అందజేసిన పార్థసారథి, వర్ల కుమార్ రాజా
- కూటమి ప్రభుత్వం పేదల సేవకే అంకితమయిందని వ్యాఖ్య
- అబద్ధాలను నిజం చేసేలా జగన్ అండ్ కో ప్రచారం చేస్తున్నారని మండిపాటు

మేడే సందర్భంగా కృష్ణా జిల్లాలో పర్యటించిన మంత్రి కొలుసు పార్థసారథి వైసీపీ అధినేత జగన్ పై విమర్శలు గుప్పించారు. జగన్, వైసీపీ నేతలు అబద్ధాలను నిజం చేసేలా 'గోబెల్స్' ప్రచారం చేస్తున్నారని మంత్రి ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం కంటే వైసీపీ

- మిగతా2లో

## డిజిటల్ సాంకేతికతతో సత్వర న్యాయం: సీజేఐ



గ్యాంగ్‌టక్: న్యాయ సాధన ప్రక్రియలకు సాంకేతికతను జోడించడం వల్ల భౌగోళిక దూరాభారాలు, న్యాయం కోసం అధికంగా డబ్బు వెచ్చించాల్సిన అగత్యం తొలగిపోతాయని, సత్వరం న్యాయం సిద్ధిస్తుందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ శుక్రవారం తెలిపారు. 'సాంకేతికత - న్యాయ విద్య'పై రెండు రోజుల జాతీయ సదస్సు ప్రారంభ సమావేశంలో సీజేఐ ప్రసంగించారు. కేసుల కాగితపు రికార్డులు కోర్టుల స్టోర్‌రూమ్‌లలో మగ్గిపోయే దశ నుంచి శక్తిమంతమైన డిజిటల్ వ్యవస్థకు మారుతున్నామని వివరించారు. ఒకప్పుడు కోర్టుకు వెళ్లడమంటే సహనానికి

- మిగతా2లో

## అక్రమార్కులపై పదునెక్కిన ఈడీ కొరడా

ప్రధాని మోదీ జమానాలో దర్యాప్తు సంస్థ పరుగులు

జప్తులు, అరెస్టులు, కేసుల నమోదులో భారీ పెరుగుదల

- మిగతా2లో




## పవనన్నా... ఇది మనందరి విజయం

### డిప్యూటీ సీఎం ప్రశంసలకు లోకేష్ స్పందన

- ఏపీలో నిన్న పదో తరగతి ఫలితాలు విడుదల
- గతేడాది కంటే మెరుగ్గా ఫలితాలు
- పదో తరగతి ఫలితాలపై లోకేష్ ను ప్రశంసించిన పవన్
- ధన్యవాదాలు తెలిపిన లోకేష్
- కూటమి ప్రభుత్వ సంస్కరణలతోనే మెరుగైన ఫలితాలని వెల్లడి
- విద్యాశాఖను దేశానికే ఆదర్శంగా నిలుపుతామని హామీ



పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించడంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభినందించినందుకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ధన్యవాదాలు తెలిపారు. "పవనన్నా ఇది మనందరి విజయం" అంటూ వినమ్రంగా బదులిచ్చారు. టీచర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యాశాఖ, ప్రభుత్వం సమష్టిగా కృషి చేయడం వల్లే ఇది సాధ్యమైందన్నారు. పవన్ కల్యాణ్ ప్రోత్సాహం, అందరి సహకారంతో ఏపీ విద్యాశాఖను

- మిగతా2లో




## పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతాయా?

### కొట్టిపారేయలేమన్న ప్రభుత్వ వర్గాలు

ఢిల్లీ: సమీప భవిష్యత్తులో పెట్రోల్, డీజిల్ ధరల పెంపును కొట్టిపారేయలేమని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ప్రపంచవ్యాప్తంగా ముడిచమురు ధరలు భారీగా పెరిగినప్పటికీ, నాలుగేళ్లుగా రిటైల్ ధరలు సవరించకపోవడం వల్ల నష్టాలు పెరుగుతున్నాయని, ఈ నేపథ్యంలో భవిష్యత్తులో పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగే అవకాశాన్ని తోసిపుచ్చలేమని పేర్కొన్నాయి. హర్మూజ్ జలసంధి మార్గంలో నౌకల రాకపోకలపై ఆంక్షలు, అమెరికా-ఇరాన్ మధ్య చర్చలు కొలిక్కి రాకపోవడంతో

- మిగతా2లో

# మరో 4 ఈఎస్ఐ ఆసుపత్రులు

- శ్రామికుల కోసం 15 'లేబర్ అడ్డా'లు
- పనిలేనప్పుడు వారికి అక్కడే నైపుణ్య శిక్షణ
- ఒకటో తేదీ అంటే గుర్తొచ్చేది 'పేదల సేవే'
- ప్రతి నెలా రూ.2,721 కోట్లు పింఛన్లుగా అందిస్తున్నాం
- కృష్ణా జిల్లా పమిడిముక్కల ప్రజావేదికలో ముఖ్యమంత్రి చంద్రబాబు




శ్రామికుల కష్టంతోనే సమాజం అభివృద్ధిలో ముందుకెళుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఎండావానా లెక్కచేయక ప్రమాదకర పరిస్థితుల్లోనూ కష్టపడి పనిచేసే కార్మికులకు సెల్యూట్ చేశారు. కార్మికుల ఆరోగ్య సంరక్షణ కోసం అమరావతి, అచ్యుతాపురం, కర్నూలు, శ్రీసిటీల్లో కొత్తగా ఈఎస్ఐ ఆసుపత్రులు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. పనికోసం ఎండా వానల్లో ఎదురుచూస్తూ నిలబడే కార్మికుల కోసం 'లేబర్ అడ్డా'ల పేరుతో ప్రయోగాత్మకంగా 15 షెల్టర్లు ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. ఎవరికైనా పని చేసేవాళ్లు కావాలని ఫోన్ చేస్తే ఇక్కడి నుంచి పంపిస్తామని, భవిష్యత్తులో వీటిని నైపుణ్య శిక్షణ కేంద్రాలుగా మారుస్తామని తెలిపారు. పని ఉంటే వెళ్తారని, లేనప్పుడు నైపుణ్య శిక్షణ పొందే ఏర్పాటు చేస్తామన్నారు. కృష్ణా జిల్లా పమిడిముక్కలలో ప్రజావేదికలో భాగంగా ఏర్పాటుచేసిన 'పేదల సేవలో', 'మే డే' కార్యక్రమాల సభలో ముఖ్యమంత్రి శుక్రవారం మాట్లాడారు. ప్రధానాంశాలివీ..

**అసంఘటిత రంగ కార్మికుల కోసం ఏటా రూ.615 కోట్లు**

'ఎన్టీఆర్ కార్మికుల కష్టాన్ని గుర్తించే.. తెలుగుదేశం పార్టీ గుర్తులో నాగలి, కార్మికుడు, గుడిసె లాంటి చిహ్నాలు పెట్టారు. ఒకటో తేదీ అంటే ప్రభుత్వానికి, తనకు గుర్తొచ్చేది పేదల సేవే. వారి రుణం తీర్చుకునేందుకే కష్టపడుతున్నాం. గత 22 నెలలుగా రాష్ట్ర పునర్నిర్మాణం కోసం రేయింబవళ్లూ శ్రమిస్తున్నాం. కూటమి ప్రభుత్వం వచ్చాక.. ఇప్పటి వరకూ 62.47 లక్షల మందికి రూ.63,188 కోట్లను పింఛన్ రూపంలో అందజేశాం. ఒకటో తేదీ కోసం ప్రతి నెలా

- మిగతా2లో

## గ్రామాల్లో నేత్ర వైద్య సేవలు అభినందనీయం



లాభాపేక్ష లేకుండా ఏపీ, తెలంగాణ, కర్ణాటక, ఒడిశా రాష్ట్రాల్లో నేత్రవైద్య సేవలు అందిస్తున్న ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ గుడ్లవల్లేరు లాంటి గ్రామీణ ప్రాంతాల్లోనూ సేవలు ప్రారంభించడం అభినందనీయమని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. కృష్ణా జిల్లా గుడ్లవల్లేరులోని పెంజంద్ర రోడ్డులో జాస్తి సుబ్బారావు,

- మిగతా2లో



## రూ.993 పెరిగిన వాణిజ్య సిలిండర్ ధర...

### రాహుల్ గాంధీ ఆగ్రహం

- మూడు నెలల కాలంలో 81 శాతం పెరిగిందన్న రాహుల్ గాంధీ
- ఈ ధర పెంపు ఎన్నికల బిల్లు అని చురక
- రూ.993 పెరగడమంటే ఒకరోజులో నమోదైన అత్యధిక పెరుగుదల అన్న రాహుల్ గాంధీ

- మిగతా2లో

# మరో 4 ఈఎస్ఐ ఆసుపత్రులు

-మొదటిపేజీ తరువాయి

రూ.2,721 కోట్లను ముందుగానే పింఛన్లకు సిద్ధంగా పెట్టుకుంటున్నాం. రాష్ట్రంలోని 88 లక్షల మంది అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమానికి ఏటా రూ.615 కోట్లు ఖర్చు చేస్తున్నాం. కార్మికులు, పేదల కోసమే 263 అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేశాం.

**లక్ష మంది కార్మికులకు నైపుణ్య శిక్షణ**

పోలవరం, అమరావతి నిర్మాణం, పారిశ్రామిక కారిడార్లు, లాజిస్టిక్, వ్యవసాయంలో అగ్రిటెక్.. వంటి అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. విశాఖలో గూగుల్ సంస్థ దేశంలోనే అతిపెద్ద పెట్టుబడి రూ.1.40 లక్షల కోట్లను పెడుతోంది. ఇది చూశాక రిలయన్స్ జియో రూ.1.70 లక్షల కోట్లు పెడతామని ముందుకొచ్చింది. కష్టజీవులకు చేతినిండా పని ఉంటోంది. లక్ష మందికి నైపుణ్య శిక్షణ ఇస్తున్నాం. నిర్మాణ రంగ కార్మికుడి కుమార్తె వివాహానికి రూ.25 వేలు ఇస్తాం. పిల్లలు పుడితే.. అతని భార్య, కుమార్తెకు రూ.20వేలు ఇస్తాం. ఎవరైనా చనిపోతే రూ.80 వేలు ఇస్తాం.

**పింఛన్ల పంపిణీపై 93 శాతం సంతృప్తి**

నేను ఒక టీం లీడర్‌ను. జట్టులో సభ్యులంతా సరిగా పనిచేస్తేనే నేను విజయం సాధించినట్టు. నా టీంలోని మహిళా అధికారి కరుణ.. ప్రతి నెలా 1న 1.66 లక్షల మంది ఉద్యోగులతో ఒక్క రూపాయి అవినీతి లేకుండా పింఛన్లు సరిగా ఇవ్వగలుగుతున్నారు. పింఛన్ల పంపిణీ బాగుందని అత్యధికంగా 93 శాతం సంతృప్తి స్థాయి వచ్చింది. కృష్ణా జిల్లా పమిడిముక్కలలో అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన ముఖ్యమంత్రి చంద్రబాబు అక్కడి చిన్నారులు, అంగన్‌వాడీ సిబ్బందితో ముచ్చటించారు. వారితో ఇలా ఫొటో దిగారు

**33 శాతం రిజర్వేషన్లు సాధించి తీరతాం**

మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను ఇప్పుడు అడ్డుకున్నా.. తప్పకుండా భవిష్యత్తులో సాధించి తీరతాం. ఆడబిడ్డలు ఎక్కువ మంది ఉంటే.. చట్టసభలకే శోభ వస్తుంది. అన్ని రంగాల్లోనూ మహిళలు రాణించాలి. డ్వాక్రా మహిళలు ఇప్పుడు రూ.28 వేల కోట్లను కార్పస్ సేవింగ్స్‌గా పెట్టుకున్నారు. గత ఏడాది లక్ష మందితో ఎంఎస్‌ఎంఈలు పెట్టించాం. ఈ ఏడాది ఐదు లక్షల మందితో పెట్టిస్తాం.

డిసెంబర్ నాటికి బందరు పోర్టు పూర్తి

2028లో వచ్చే కృష్ణా పుష్కరాలకు శాశ్వతంగా నీటి ఎద్దడి లేకుండా చేస్తాం. బందరుపోర్టు పనులు 57 శాతం పూర్తయ్యాయి. వచ్చే డిసెంబర్ నాటికి పనులు పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టాను. భారత్‌మాల పథకంలో భాగంగా మచిలీపట్నం బైపాస్, విజయవాడ-మచిలీపట్నం రహదారులు ఆరు లేన్లుగా విస్తరణ జరుగుతున్నాయి.

ఉత్తమ కార్మికులకు సీఎం చేతుల మీదుగా శ్రమశక్తి పురస్కారాలు అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా.. అత్యుత్తమ సేవలు అందించిన కార్మికులు, యాజమాన్యాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా శ్రమశక్తి పురస్కారాలను అందజేశారు.

పురస్కారాలు అందుకున్న కార్మికులు

ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేటలోని రామ్‌కో సిమెంట్స్ లిమిటెడ్ కార్మికుడు ఎస్.పోతురాజు

బాపట్ల జిల్లా చీరాలకు చెందిన ఐటీసీ కంపెనీ కార్మికుడు కె.రామకృష్ణ

కృష్ణా జిల్లా బాపులపాడు మండలం బొమ్ములూరులోని 1947 ఐఎన్‌సీ కంపెనీకి చెందిన పిల్లా జ్యోతి

కర్నూలు జిల్లా గొండిపర్లలోని శ్రీ రాయలసీమ హైపో ప్లాంట్‌కు చెందిన ఎం.రవికుమార్

**ఉత్తమ యాజమాన్య పురస్కార గ్రహీతలు**

కృష్ణా జిల్లా పెద్దఅవుటపల్లిలోని హైటెక్ ఫ్రిర్ సిస్టమ్స్ లిమిటెడ్ డైరెక్టర్ కె.సుమంత్

కృష్ణా జిల్లా పామర్రు మండలం కురుమద్దాలిలోని సామ్ ఆక్వా ఎక్స్‌పోర్ట్స్ ఎల్ఎల్‌పీ సంస్థ సీఎండీ వి.సాంబశివరావు

కృష్ణా జిల్లా బొమ్ములూరులోని దీపక్ నెక్స్ట్ జెన్ ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ కె.అప్పారావు

**నాశనం చేయడమనేది జగన్ మానసిక సమస్య**

జగన్‌ది వైకాపా కాదు.. గొడ్డలి, కోడికత్తి పార్టీ. ఆయననకు ఒక మానసిక సమస్య ఉంది. అందరినీ మోసం చేయడం.. అవకాశం ఇస్తే అందరినీ నాశనం చేయడం. గద్దెనెక్కిన తొలిరోజే ప్రజావేదికను కూల్చేశారు. మేం కష్టపడి పోలవరం 72 శాతం పూర్తిచేస్తే నాశనం చేశారు. మళ్లీ మీరు ఆయన్ను నమ్మితే.. నేను అభివృద్ధి చేయడం, ఆయనొచ్చి విధ్వంసం చేయడం ఇదే జరుగుతుంది.

**ఇదిగో లేబర్ అడ్డా**

పమిడిముక్కల సభా ప్రాంగణం వద్ద సీఎం పరిశీలనార్థం ఏర్పాటు చేసిన లేబర్‌అడ్డా నమూనా ఇది. ప్రభుత్వం సమీకృత కార్మిక సౌకర్యాల సముదాయాలు (లేబర్ అడ్డా)లను విజయవాడ, విశాఖపట్నం, రాజమహేంద్రవరం, తిరుపతి, నెల్లూరు నగరాల్లో ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయనుంది. వీటిలో కార్మికులకు అవసరమైన మౌలిక సదుపాయాలతో పాటు ప్రతిరోజూ పని దొరికేలా ఆన్‌లైన్ విధానాన్ని రూపొందించారు.

# అక్రమార్కులపై పదునెక్కిన ఈడీ కొరడా

ఊసరవెల్లిలా రంగులు మారుస్తోన్న ఆర్థిక నేరగాళ్లను కట్టడి చేయడంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దూకుడు పెంచింది. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవడం ద్వారా సైబర్ మోసాలపై నిఘానూ ఈ దర్యాప్తు సంస్థ తీవ్రతరం చేసింది. సంస్థ 70 వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా శుక్రవారం విడుదల చేసిన 2025-26 వార్షిక నివేదికలోని గణాంకాలు పలు ఆసక్తికరమైన విశేషాలను వెల్లడించింది. ప్రధాని మోదీ పాలనలో ఈడీ పనితీరులో చురుకుదనం, కరకుదనం విస్పష్టమవుతోంది. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ పాలనా కాలంతో పోలిస్తే మోదీ పాలనలోని మొదటి పదేళ్లలో ఎఫ్ఐఆర్ (ఈసీఐఆర్) నమోదులు, అరెస్టులు, జప్తులు, ఛార్జిషీట్ల దాఖలు, దోషులకు శిక్షలు గణనీయంగా పెరిగాయని తెలుస్తోంది.

గత యూపీఏ పాలన(2005-14)తో పోలిస్తే ప్రధాని మోదీ హయాం(2014-24)లో ఏడాదికి సగటున కేసుల నమోదు 144%, జప్తులు 494%, జప్తుచేసిన ఆస్తుల విలువ 1977%, అరెస్ట్‌లు 3,900%, ఛార్జిషీట్ల దాఖలు 1,366%, అనుబంధ ఛార్జిషీట్ల దాఖలు 1,800%, సోదాలు 7,900% పెరిగాయి.

నేర నిరూపణ జరిగి శిక్షలు పడిన వ్యక్తుల సంఖ్య, మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద జప్తు మొత్తం గత యూపీఏ పాలనలో జీరోకి పరిమితం కాగా, మోదీ హయాంలో అది గణనీయంగా పెరిగింది.

ఆర్థిక మోసాలకు గురైన బాధితులకు గతంలో పైసా కూడా తిరిగి చెల్లించలేదు. ప్రధాని మోదీ పాలనలో ఇప్పటి వరకూ రూ.63వేల కోట్లు చెల్లించారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిర్దిష్ట గడువులోగా దర్యాప్తు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఈడీ వెల్లడించింది. అన్ని కొలమానాల్లోనూ 2024-25, 2025-26లో గరిష్ఠ పనితీరును కనబరిచినట్లు పేర్కొంది. 2024-25తో పోలిస్తే 2025-26లో కేసుల నమోదు సంఖ్య 39% పెరిగింది.గత రెండేళ్లలో సగటున 900 కేసులు నమోదయ్యాయని, 2014-15 నుంచి 2023-24 మధ్య పదేళ్లతో పోలిస్తే ఈ సంఖ్య దాదాపు రెట్టింపు అని తెలిపింది.

ఇదే సమయంలో ప్రాసిక్యూషన్ ఫిర్యాదులు సగటున 600 దాఖలు చేశామని, అంతముందు పదేళ్లలో యేటా సగటున దాఖలైన 130తో పోలిస్తే ఇది నాలుగురెట్లు అధికమని ఈడీ వెల్లడించింది.

ప్రస్తుతం కేసుల దర్యాప్తులో డేటా అనలిటిక్స్, అడ్వాన్స్‌డ్ సైబర్ ఫోరెన్సిక్ టూల్స్ ఉపయోగిస్తున్నట్లు ఈడీ వెల్లడించింది.సోదాలతో పాటు, వివిధ డేటాబేస్‌ల నుంచి వచ్చే ఆర్థిక నిఘా సమాచారాన్ని, కార్పొరేట్, వ్యక్తిగత ఆస్తుల రికార్డులను రియల్‌టైమ్‌లో విశ్లేషించడం వల్ల ఆధారాలు సంపాదించడం సులభమవుతోందని పేర్కొంది. ఈడీ కేసుల్లో శిక్షల శాతం 94% దాకా ఉందని, ప్రస్తుతం ట్రయల్ కోర్టుల ముందు పెండింగ్‌లో ఉన్న 2,400 కేసుల్లో నిందితులందరికీ శిక్షపడుతుందని బలంగా విశ్వసిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ రాహుల్ నవీన్ పేర్కొన్నారు.

# పవనన్నా... ఇది మనందరి విజయం

-మొదటిపేజీ తరువాయి

దేశానికే రోల్ మోడల్‌గా నిలుపుతానని లోకేష్ స్పష్టం చేశారు.అంతకుముందు, పదో తరగతి ఫలితాలపై పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. విద్యాశాఖలో మంత్రిగా నారా లోకేష్ అమలు చేస్తున్న ప్రణాళికలు ప్రశంసనీయమని, కూటమి ప్రభుత్వ సంస్కరణలతోనే అద్భుత ఫలితాలు వచ్చాయని అన్నారు. గత ఏడాదితో పోలిస్తే ఉత్తీర్ణత శాతం సుమారు 4 శాతం పెరిగిందని పవన్ గుర్తుచేశారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత 72.8 శాతం నుంచి 78.39 శాతానికి పెరగడం శుభపరిణామమన్నారు. మెగా పేరెంట్ టీచర్స్ మీట్, పరీక్షలకు ముందు అమలు చేసిన 100 రోజుల ప్రణాళిక వంటివి సత్ఫలితాలనిచ్చాయని ఆయన వివరించారు. ఈ విజయం వెనుక ఉన్న ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులకు పవన్ అభినందనలు తెలియజేశారు.

## పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతాయా?

-మొదటిపేజీ తరువాయి

అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు భారీగా పెరుగుతున్నాయి. ఇటీవల బ్యారెల్ ధర 126 డాలర్లకు చేరుకుంది. నాలుగేళ్లలో ఇదే గరిష్ఠం. ఆ తర్వాత కొంత తగ్గి ప్రస్తుతం 110 డాలర్లపైనే కొనసాగుతోంది.

**ఇది ఎన్నికల బిల్లే.. ఇక పెట్రోల్ వంతు: రాహుల్**

వాణిజ్య అవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్ ధరను భారీగా పెంచడంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. ఇది 'ఎన్నికల బిల్లు' అంటూ కేంద్రంపై విమర్శలు గుప్పించారు. కేంద్రం తర్వాతి బాదుడు పెట్రోల్, డీజిల్‌పైనే అంటూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. "ఎన్నికల తర్వాత ద్రవ్యోల్బణ సెగ తగులుతుందని నేను ముందే చెప్పా. అన్నట్లుగానే వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరను ఒకేసారి రూ.993 పెంచారు. ఫిబ్రవరి నుంచి ఇప్పటివరకు వాణిజ్య సిలిండర్‌పై రూ.1380 పెంచారు. అంటే కేవలం మూడు నెలల్లోనే 81శాతం పెరిగింది. టీ స్టాల్, దాబా, హోటల్, బేకరీ, స్వీట్‌షాపులకు ఇక భారమే. ఈ ప్రభావం మీ ప్లేట్‌పైనా పడుతుంది. ఇప్పుడు గ్యాస్‌పై పెంచారు. తర్వాతి బాదుడు పెట్రోల్, డీజిల్‌పైనే" అని రాహుల్ గాంధీ కేంద్రంపై మండిపడ్డారు. ప్రధాని నరేంద్ర మోదీని 'ఇన్‌ఫ్లేషన్ మ్యాన్ మోదీ' అంటూ కాంగ్రెస్ ఎద్దేవా చేసింది. వాణిజ్య సిలిండర్ల ధరలను కేంద్రం తరచూ పెంచుతూ వ్యాపారాలను భారంగా మారుస్తోందని దుయ్యబట్టింది.

# ఎమ్మెల్యేల కంటే ప్రజలే ముఖ్యం..

## 22 నెలల్లో రూ.63 వేల కోట్లు పెన్షన్లకు ఖర్చు చేశాం

-మొదటిపేజీ తరువాయి

ఎండ, వానల నుంచి రక్షణ కల్పించేలా అన్ని వసతులతో ఈ లేబర్ అడ్డాలను నిర్మిస్తామని తెలిపారు. ఇవి కేవలం కార్మికులు సేద తీరే షెల్టర్లుగానే కాకుండా, వారి నైపుణ్యాన్ని పెంచే 'స్కిల్ డెవలప్‌మెంట్' కేంద్రాలుగా కూడా పనిచేస్తాయని వివరించారు. ఆధునిక పనిముట్లు అందించి, శిక్షణ ఇవ్వడం ద్వారా కార్మికుల ఆదాయాన్ని రెట్టింపు చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని 88 లక్షల మంది అసంఘటిత కార్మికులకు మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**సంక్షేమానికి పెద్దపీట: చంద్రబాబు**

సంక్షేమ పథకాల అమలులో ఎన్డీఏ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని చంద్రబాబు పునరుద్ఘాటించారు. రాష్ట్రంలో 62.47 లక్షల మందికి ప్రతినెలా పింఛన్లు అందిస్తున్నామని, గత 22 నెలల్లోనే పింఛన్ల కోసం రూ.63 వేల కోట్లకు పైగా ఖర్చు చేశామని వివరించారు. ఏడాదికి రూ.33 వేల కోట్లు కేవలం పింఛన్లకే కేటాయిస్తున్న ఏకైక ప్రభుత్వం తమదేనని, దీనిని భారంగా కాకుండా బాధ్యతగా భావిస్తున్నామని స్పష్టం చేశారు. అలాగే, రాష్ట్రవ్యాప్తంగా 263 అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసి పేదలకు రూ.5కే నాణ్యమైన భోజనం అందిస్తున్నామని గుర్తుచేశారు. గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన కార్మిక సంక్షేమ పథకాలకు మళ్లీ జీవం పోశామని తెలిపారు. నిర్మాణ రంగ కార్మికుడి వివాహానికి రూ.25 వేలు, ప్రసూతి సాయంగా రూ.20 వేలు, సాధారణ మరణానికి రూ.60 వేల ఆర్థిక సాయం అందిస్తున్నట్లు వెల్లడించారు. కార్మికుల సౌకర్యార్థం అచ్యుతాపురం, గుంటూరు, శ్రీసిటీ, కర్నూలుతో పాటు రాజధాని అమరావతిలోనూ కొత్త ఈఎస్ఐ ఆసుపత్రులు నిర్మిస్తామని హామీ ఇచ్చారు.

**ప్రజలతోనే నా నిబద్ధత**

గత ప్రభుత్వ హయాంలో ప్రజలు స్వేచ్ఛగా తిరిగే, నవ్వే పరిస్థితి లేదని, ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాకే రాష్ట్రానికి మరో స్వాతంత్ర్యం వచ్చిందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. తాను, పవన్ కల్యాణ్, ప్రధాని మోదీ కలిసి రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని ఇచ్చిన మాట కోసం గత 22 నెలలుగా నిరంతరం శ్రమిస్తున్నామని అన్నారు. "నా నిబద్ధత ప్రజలతోనే. ఎమ్మెల్యేల తరఫున నేను ఉండను, ప్రజల పక్షానే ఉంటాను. వారి పనితీరును ప్రజల సమక్షంలోనే సమీక్షిస్తాను" అని తేల్చిచెప్పారు. పోలవరం, అమరావతి వంటి ప్రాజెక్టులతో కార్మికులకు చేతినిండా పని కల్పిస్తూ, తెలుగు జాతిని దేశంలోనే ప్రథమ స్థానంలో నిలబెట్టడమే తన ధ్యేయమని చంద్రబాబు పేర్కొన్నారు.

## వైసీపీ హయాంలోనే ఎక్కువ సంక్షేమం జరిగిందని నిరూపించే దమ్ము జగన్ అండ్ కోకు ఉందా?

-మొదటిపేజీ తరువాయి

హయాంలోనే ఎక్కువ సంక్షేమం జరిగిందని నిరూపించే దమ్ము జగన్ అండ్ కోకు ఉందా? అని ఆయన సవాల్ విసిరారు. ఏ గ్రామానికైనా వచ్చి చర్చించడానికి తాము సిద్ధమని స్పష్టం చేశారు. మేడే సందర్భంగా మొవ్వ మండలం కారకంపాడులో ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజాతో కలిసి మంత్రి స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్ నగదు అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి నెల 1వ తేదీని ఒక కార్యక్రమంగా భావించి పేదలకు పింఛన్లు అందజేస్తున్నారని, కూటమి ప్రభుత్వం పేదల సేవకే అంకితమైందని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమం, పిల్లల భవిష్యత్తే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని తెలిపారు. అందరికీ అమ్మ ఒడి ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక జగన్ మడమ తిప్పారని పార్థసారథి ఎద్దేవా చేశారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో రోడ్లు అధ్వానంగా ఉండేవని, ఇప్పుడు కూటమి పాలనలో మారుమూల ప్రాంతాలకు సైతం రోడ్లు వేస్తూ రవాణా వ్యవస్థను మెరుగుపరుస్తున్నామని తెలిపారు.

## రూ.993 పెరిగిన వాణిజ్య సిలిండర్ ధర.. రాహుల్ గాంధీ ఆగ్రహం .

వాణిజ్య సిలిండర్ ధరలు భారీగా పెరిగిన విషయం తెలిసిందే. ఈ ధరల పెంపుపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. కేవలం మూడు నెలల్లోనే వాణిజ్య సిలిండర్ ధరను 81 శాతం పెంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాణిజ్య సిలిండర్ ధరను ఒక్కరోజులోనే రూ.993 పెంచారని, ఇది కచ్చితంగా ఎన్నికల బిల్లు అని ఎద్దేవా చేశారు. ఎన్నికల తర్వాత ధరలు పెరుగుతాయని తాను ముందే హెచ్చరించానని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. అందుకు నిదర్శనమే నేడు వాణిజ్య సిలిండర్ ధర పెంపు అని తెలిపారు. రూ.993 పెరగడమంటే, ఇది ఒకరోజులో నమోదైన అతిపెద్ద పెరుగుదల అని ఆయన అన్నారు. ఫిబ్రవరి నెల నుంచి ఇప్పటి వరకు ధర రూ.1,380 పెరిగిందని ఆరోపించారు. అంటే గత మూడు నెలల కాలంలో 81 శాతం పెరుగుదల నమోదైనట్లు చెప్పారు.వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలు పెరగడం వల్ల ఈ ప్రభావం చిన్న చిన్న వ్యాపారులపై తీవ్రంగా ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. టీ దుకాణాలు, చాయ్-టిఫిన్ డబ్బాలు, హోటళ్లు, బేకరీలు, మిఠాయి దుకాణాలు తదితర వాటిపై ప్రభావం పడుతుందని అన్నారు. తద్వారా ఇది సామాన్యులకు కూడా భారంగా మారుతుందని అన్నారు.నేటి ధరల పెంపుతో 19 కేజీల వాణిజ్య సిలిండర్ రూ.3 వేలకు పైగా ధర పలుకుతోంది.

## ఆర్టీసీ కార్మికులకు సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) ఉద్యోగులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. ఇటీవల కార్మికులు చేపట్టిన మూడు రోజుల సమ్మె కాలానికి వేతనాలు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ కాలాన్ని రెగ్యులర్ డ్యూటీగా పరిగణించనున్నట్లు సీఎం స్పష్టం చేశారు. అదేవిధంగా, సమ్మె సమయంలో కార్మికులపై నమోదు చేసిన పోలీసు కేసులను కూడా ఉపసంహరించుకోవాలని ఆయన ఆదేశించారు.

హైదరాబాద్‌లోని తన నివాసంలో నిన్న టీజీఎస్ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) నేతలతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సమావేశంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా పాల్గొన్నారు. సమ్మె కాలానికి వేతనాలు చెల్లించాలని, కేసులు ఎత్తివేయాలని కార్మిక సంఘాల నేతలు చేసిన విజ్ఞప్తికి సీఎం సానుకూలంగా స్పందించారు. ఈ హామీల అమలుకు తక్షణ చర్యలు చేపట్టాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌ను, ఉన్నతాధికారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఆర్టీసీ కార్మికుల సమస్యలను 100 శాతం పరిష్కరించడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. సంస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ఇప్పటికే మహాలక్ష్మి పథకం ద్వారా రూ.8,000 కోట్లు అందించిందని, ఉద్యోగుల బకాయిల కోసం రూ.1,000 కోట్లు విడుదల చేసిందని గుర్తుచేశారు.అలాగే, మెట్రో రైల్ నెట్‌వర్క్‌కు అనుసంధానంగా 1,000 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేయనున్నట్లు సీఎం వెల్లడించారు. శంషాబాద్ సమీపంలోని బహదూర్‌గూడలో 150 ఎకరాల్లో, గజులరామారంలో 100 ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయి బస్ టెర్మినళ్లు నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్టీసీ జేఏసీ సంఘాల నేతలు సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## అలర్ట్..నేడు ఫోన్లలో బీప్ సౌండ్ వస్తే కంగారు పడకండి..

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వం చేపట్టిన ఒక కీలకమైన పరీక్ష మాత్రమే. దేశవ్యాప్తంగా విపత్తుల సమయంలో ప్రజలను అప్రమత్తం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం 'సెల్ బ్రాడ్కాస్ట్ అలర్ట్' వ్యవస్థను పరీక్షిస్తోంది. సునామీలు, భూకంపాలు, పిడుగుపాట్లు లేదా గ్యాస్ లీకేజీల వంటి అత్యవసర సమయాల్లో లక్షలాది మంది ప్రజలకు క్షణాల్లో సమాచారాన్ని చేరవేయడం ఈ వ్యవస్థ ముఖ్య ఉద్దేశ్యం. దీని ద్వారా విపత్తు సంభవించే ముందే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లే అవకాశం కలుగుతుంది. ప్రభుత్వం స్వదేశీ సాంకేతికతతో రూపొందించిన ఈ 'సెల్ బ్రాడ్కాస్ట్ సిస్టమ్' పనితీరును నిర్ధారించుకోవడానికి ఈ జాతీయ స్థాయి పరీక్షలను నిర్వహిస్తోంది.

**అమిత్ షా చేతుల మీదుగా ప్రారంభం..**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర సమాచార శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో కలిసి ఈ మొబైల్ ఆధారిత విపత్తు కమ్యూనికేషన్ వ్యవస్థను అధికారికంగా ప్రారంభించనున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఎటువంటి నెట్‌వర్క్ జాప్యం లేకుండా వేగంగా హెచ్చరికలను పంపడం ఈ సిస్టమ్ ప్రత్యేకత. కాబట్టి, మీ ఫోన్‌కు ఇటువంటి 'టెస్ట్ అలర్ట్' వచ్చినప్పుడు అది కేవలం వ్యవస్థను మెరుగుపరచడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నమని గుర్తించండి.

## డిజిటల్ సాంకేతికతతో సత్వర న్యాయం: సీజేఐ

-మొదటిపేజీ తరువాయి

పరీక్షగా ఉండేదని సీజేఐ గుర్తుచేశారు. "హిమాలయ పర్వతాలు ఎంత గంభీరంగా ఉంటాయో, అక్కడ ప్రయాణం కూడా అంత నెమ్మదిగా, అనిశ్చితంగా ఉంటుంది. ఒక దశాబ్దం క్రితం సిక్కిం కక్షిదారుడు న్యాయం కోసం కోర్టుకు వెళ్లాలంటే ఇరుకైన కొండదారుల్లో ప్రతికూల వాతావరణంలో రోజుల తరబడి ప్రయాణించవలసి వచ్చేది. డిజిటల్ సాంకేతికత ఈ అడ్డంకులను తొలగిస్తోంది" అని ఆయన అన్నారు. న్యాయస్థానాలలో ఈ-సేవా కేంద్రాల విస్తరణ కూడా జరగాలని సీజేఐ అన్నారు. ఈ కార్యక్రమంలో సీషెల్స్ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి రోనీ జేమ్స్ గోవిందన్, శ్రీలంక సుప్రీం కోర్టు న్యాయమూర్తి మహమ్మద్ ధిలీప్ నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో నేత్ర వైద్య సేవలు అభినందనీయం

-మొదటిపేజీ తరువాయి

పోలవరపు సత్యనారాయణ మెమోరియల్ ఎల్వీ ప్రసాద్ నేత్రవైద్య విజ్ఞాన సంస్థ ఐకేర్ సెంటర్‌ను ఆయన వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎల్వీ ప్రసాద్ నేత్రవైద్య విజ్ఞాన సంస్థ వ్యవస్థాపక ఛైర్మన్ జీఎన్ రావుతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. సమాజానికి ఎంతో కొంత తిరిగి ఇవ్వాలనే సంకల్పంతో సువెన్ లైఫ్ సైన్సెస్ సంస్థ ఛైర్మన్ జాస్తి వెంకట్ ఈ ఐకేర్ సెంటర్‌ను నిర్మించడం అభినందనీయమన్నారు. ఈ సంవత్సరం 4 లక్షల క్యాటరాక్ట్ సర్జరీలు లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళుతోందని చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి పాఠశాలలో విద్యార్థులకు నేత్ర వైద్య పరీక్షలు చేస్తామన్నారు. ఐకేర్ సెంటర్‌లో చంద్రబాబు నేత్రవైద్య పరీక్ష చేయించుకున్నారు. కార్యక్రమంలో ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి ఆర్టిసి కార్మికులకు ఎమ్మెల్యే గుడ్ న్యూస్



**వనపర్తి జిల్లా  పెన్ సత్తా, మే 01:**మేడే సందర్భంగా వనపర్తి ఆర్టీసీ డిపోలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులందరికీ త్వరలోనే ప్రభుత్వ ఉద్యోగ హోదా కల్పిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను స్పీడప్ చేస్తాం. ప్రతి కార్మికుడికి సర్కార్ కొలువు గ్యారంటీ" అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. గత ప్రభుత్వాలు పట్టించుకోని విలీన ప్రక్రియను తమ ప్రభుత్వం వేగవంతం చేస్తుందని తెలిపారు.

ఎమ్మెల్యే ప్రకటనతో డిపోలో కార్మికులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది" అని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

## ఘనంగా నర్సాయిగూడెం గ్రామంలో కార్మిక జోజప్ప పండుగ వేడుకలు.










**వలిగొండ మండలం  పెన్ సత్తా, మే 01:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నర్సయ్యగూడెం గ్రామంలో శుక్రవారం కార్మిక జోజప్ప పండుగను ప్రతి ఏటా మే 1న క్రైస్తవులు,ఘనంగా జరుపుకున్నారు.ఇది దైవకుమారుడైన యేసును పెంచిన తండ్రి, వృత్తిరీత్యా వడ్రంగి అయిన పునీత జోజప్పను కార్మికులకు పాలకుడిగా గౌరవిస్తూ,పని యొక్క పవిత్రతను, కార్మికుల హక్కులను స్మరించుకునే 1955లో పోప్ 12వ పయస్ మే 1వ తేదీన కార్మిక దినోత్సవంతో పాటు పునీత జోజప్ప పండుగను జరుపుకోవాలని ప్రకటించారు.ఆదర్శం జోజప్ప తన కష్టార్జితంతో కుటుంబాన్ని పోషించిన విధానాన్ని ఆదర్శంగా తీసుకుని, శ్రమకు గౌరవం ఇవ్వాలని ఈ పండుగ బోధిస్తుంది.వేడుకలు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు,దివ్యపూజ బలి నిర్వహిస్తారు.కార్మికులందరికీ మేలు జరగాలని,వారికి మంచి వేతనాలు,రక్షణ లభించాలని ప్రార్థిస్తారు.ఈ రోజు అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే) కూడా కావడంతో,కార్మికుల హక్కులు, పని పరిస్థితుల మెరుగుదలపై చర్చ, సంఘాలు దృష్టి సారిస్తాయి. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పసల జ్యోతి విజయానంద్ చర్చి సంఘం అధ్యక్షులు కాట జోజప్ప ఉపాధ్యక్షులు పసల చిన్నయ్య కార్యదర్శి విన్సెంట్ సంఘ సభ్యులు గుడిగ సల్మోన్ ఫాదర్లు జోష్. బీసెఫ్, ప్రసాద్ క్రైస్తవ బంధువులు గ్రామ పెద్దలు ఇన్నయ్య కాట బాలరాజు ఆరోగ్యం జాన్సు,తదితరులు పాల్గొన్నారు

## కరుణాపురంలో మేడే గ్రామ పంచాయతీ సిబ్బందికి సన్మానం



**హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం  పెన్ సత్తా, మే 01:**కరుణాపురం గ్రామ పంచాయతీ పరిధిలో మేడే సందర్భంగా పంచాయతీ సిబ్బందిని ఘనంగా సన్మానించారు. గ్రామ సర్పంచ్ గుర్రపు రీనా ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాలకవర్గం తరఫున సిబ్బందికి నిత్యావసర సరుకులు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ గుర్రపు రీనా ప్రవీణ్ మాట్లాడుతూ, పంచాయతీ సిబ్బంది గ్రామ పరిశుభ్రత, అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, కొనియాడారు. ఎండ, వాన తేడా లేకుండా ప్రజల సేవలో నిరంతరం కృషి చేస్తున్న వారి సేవలు అమూల్యమని పేర్కొన్నారు. మేడే రోజున కార్మికుల శ్రమను గుర్తించి గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆకారపు అనిల్ కుమార్, పంచాయతీ కార్యదర్శి పద్మ గారు, వార్డు సభ్యులు ఆకారపు అరుణ్, రాజారపు జ్యోతి పాల్గొన్నారు.

# నక్కపల్లిలో ఘనంగా మేడే వేడుకలు



**నక్కపల్లి, పెన్ సత్తా, మే 01:**నక్కపల్లి మండలంలో పలు గ్రామాల్లో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే)ను సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు శుక్రవారం అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నక్కపల్లి ఆటో స్టాండ్, సిఐటియు కార్యాలయం, ఉపమాక, రాజయ్యపేట, వేంపాడు తదితర గ్రామాలలో సిఐటియు జెండాను ఆవిష్కరించారు.ఈసందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి మనబాల రాజేష్, జిల్లా కమిటీ సభ్యులు ఎం. దుర్గారాణి మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తీవ్రంగా ఖండించారు. కార్మికుల హక్కులను కాలరాస్తూ తీసుకొస్తున్న లేబర్ కోడ్స్‌ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేసి, ఎనిమిది గంటల పని విధానాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని వారు స్పష్టం చేశారు. పెరుగుతున్న దోపిడీ, అన్యాయాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. మేడే స్ఫూర్తిని నిలబెట్టుకుంటూ కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతర పోరాటమే మార్గమని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిక్కి శ్రీను, కొర్ర ప్రసాద్,గిరి, నాగు, బుజ్జి, కనకరాజు, పెద్ద ఎత్తున్న కార్మికులు పాల్గొన్నారు.




## ఉజ్వల భవిష్యత్తుకు 'బాల భరోసా' ఒక వరం.




- **జిల్లా కలెక్టర్ అంకిత్**
- **మాతా శిశు సంరక్షణ కేంద్రంలో ఘనంగా "బాల భరోస"కార్యక్రమం.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా  పెన్ సత్తా, మే 01:**స్థానిక జిల్లా కేంద్రంలోని రామవరంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రం లో జిల్లా సంక్షేమ అధికారిణి జె. స్వర్ణలత లేనినా ఆధ్వర్యంలో జిల్లా స్థాయి "బాల భరోస" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యమే లక్ష్యంగా, వారి ఎదుగుదలలో తలెత్తే లోపాలను తొలి దశలోనే గుర్తించి నివారించేందుకు 99 రోజుల ప్రజా ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'బాల భరోసా' కార్యక్రమం జిల్లా మహిళా శిశు సంక్షేమం మరియు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గతవారం రోజులుగా క్షేత్రస్థాయిలో కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అదేవిధంగా ముఖ్యంగా సున్నా నుండి ఐదు సంవత్సరాల లోపు చిన్నారులపై ప్రత్యేక దృష్టి సారించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని, పిల్లల్లో ఉండే,న్యూరో డెవలప్‌మెంట్ (నాడీ వ్యవస్థ సంబంధిత) సమస్యలు,శారీరక ఎదుగుదల లోపాలు, మానసిక వికాసంలో ఆలస్యంవంటి అంశాలను ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా వారికి మెరుగైన చికిత్స అందించే అవకాశం ఉంటుందని, దానికి అనుగుణంగా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు వైద్య ఆరోగ్య శాఖలు సమన్వయం తో పనిచేసి ఆరోగ్య తెలంగాణ నిర్మాణానికి భాగస్వామ్యం కావాలన్నారు . "బాల భరోస" కార్యక్రమం ముఖ్య ఉద్దేశం సకాలంలో జోక్యం అని పిల్లలలో ఏవైనా లోపాలు ఉన్నట్లు గుర్తిస్తే, వెంటనే వైద్య నిపుణుల పర్యవేక్షణలో చికిత్స ప్రారంభించి, ఆ సమస్య తీవ్రతరం కాకుండా చూడాలన్నారు. ప్రతి చిన్నారి శారీరక మరియు మానసిక స్థితిని నిశితంగా పరిశీలించి, అవసరమైన వారికి ప్రత్యేక వైద్య సేవలు అందించడం. చిన్నారులు ఆరోగ్యంగా, సంతోషంగా పెరిగేలా చూడటమే కాకుండా, వారి భవిష్యత్తుకు భరోసా కల్పించాలన్నారు. అదేవిధంగా జిల్లా సంక్షేమ అధికారిణి జె. స్వర్ణలత లేనినా మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 2061 కేంద్రాలలో నమోదైన సున్నా నుండి ఐదు సంవత్సరాలలోపు అంగన్వాడి కేంద్రాలలో నమోదైన పిల్లలను ఆర్బిఎస్కె టీముల ద్వారా ముందస్తు అనారోగ్య గుర్తింపులో భాగంగా న్యూట్రిషన్ హెల్త్ ట్రాకింగ్ సిస్టం ద్వారా జిల్లాలో ఉన్న 60,000 మంది చిన్నారులను 42 ప్రశ్నల ద్వారా ఆన్లైన్ పోర్టల్లో వివరాలను నమోదు చేయడం జరిగిందని, దానికి అనుగుణంగా పిల్లల అభివృద్ధిలో వెనకడుగు, న్యూరో డెవలప్మెంట్ మరియు శారీరక లోపాలు ఉన్న పిల్లలను గుర్తించి శుక్రవారం జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ నేతృత్వంలో ప్రత్యేక పర్యవేక్షణ తో కూడిన పరీక్షలు నిర్వహించడం జరిగిందని, ఈ ఒక్క అవకాశాన్ని సద్వినియోగం ఈరోజు మాత్రమే చేసుకోకుండా సూచించిన తేదీలలో క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకోవాలని, అంగనవాడి టీచర్లను సకాలంలో జోక్యం చేసుకొని స్థానిక ప్రాథమిక వైద్య కేంద్రాలలో చికిత్స అందించి పిల్లల సంపూర్ణ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు, ప్రతి చిన్నారి ఆరోగ్యంగా ,సంతోషంగా , సురక్షితమైన భవిష్యత్తును నిర్మించే బాధ్యత మన అందరిపై ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ 0 నుండి 05 సంవత్సరాల పిల్లలు అందిస్తున్న సేవలను మాతా శిశు సంరక్షణ కేంద్రంలోని సిబ్బందిని అడిగి తెలుసుకుని మెరుగైన సేవలు అందించాలని, మాతా శిశు సంరక్షణ కేంద్రంలోని ప్రతి విభాగాన్ని పరిశీలించి సూచనలు జారీ చేయడం జరిగింది. తదుపరి "బేటి బచావో" కార్యక్రమంలో భాగంగా "భేటీ జన్మోత్సవ్"నిర్వహించి నెలలోపు జన్మించిన ఆడపిల్లలకు బేటి జన్మోత్సవ్ కిట్లను అందజేశారు.

ఈ కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది డాక్టర్ ప్రతాప్,డాక్టర్ వినోద్, నాగభూషణం, పీడియాట్రిషన్ డాక్టర్లు, జిల్లా స్థాయి ఆర్బిఎస్కె సిబ్బంది, నేషనల్ న్యూట్రిషన్ మిషన్ జిల్లా సమన్వయకర్త పి. సంపత్, సిడిపివోలు లక్ష్మీ ప్రసన్న, వెంకటరమణ, సూపర్వైజర్లు ,అంగనవాడి లిసిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## భద్రాచలం త్రివేణి పాఠశాలలో పదవ తరగతి పరీక్ష ఫలితాల ప్రభంజనం...

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా  పెన్ సత్తా, మే 01:**త్రివేణి పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న కే దర్శిని 579/600 మార్కులతో భద్రాచలం డివిజన్ టాప్ ప్లేస్ లో నిలిచింది. అదేవిధంగా పి. హర్షిణి ప్రియ 574/600, కే.మనోహర్ రెడ్డి 572/600 , జి పి ఎల్ అక్షయ 570/600 మరియు వై.సాయి సిరి 570/600 వంటి టాప్ మార్కులతో అగ్రస్థానంలో నిలిచారు. త్రివేణి పాఠశాలలో మొత్తం పదవ తరగతి విద్యార్థులు 82 మందికి గాను 51 మందికి పైగా 500 మార్కులతో విజయ డంకా మోగించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్. తెల్లం వెంకటరావు మొదటి విభాగంలో లో నిలిచిన విద్యార్థులను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు మాట్లాడుతూ భద్రాచలం పట్టణంలోని పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో టాప్ ప్లేస్ లో నిలిచిన త్రివేణి పాఠశాలకు, సహకరించిన తల్లి దండ్రులకు మరియు బోధనా సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా ఇంత అత్యధిక శాతం మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులందరకి శుభాశీస్సులు అందించారు .త్రివేణి పాఠశాలలో ప్రతి సంవత్సరం పదవ తరగతి పరీక్ష ఫలితాలలో వారి యొక్క సత్తా చాటుతున్నందుకు,ఈ ఘన విజయాని కి చక్కటి ప్రణాళికను రూపొందిస్తున్న యాజమాన్యాని కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నిరుపమ,ఏవో బాబురావు, వైస్ ప్రిన్సిపాల్ విమల, అకాడమిక్ ఇన్చార్జి నరేష్ ,క్యాంపస్ ఇన్చార్జి సురేష్ , సందీప్ మరియు తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.




## మేడే స్ఫూర్తితో నూతన పోరాటాలకు సిద్ధం కావాలి

- **సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**
- **చికాగో వీరుల త్యాగఫలం కార్మిక వర్గానికి దిక్సూచి**
- **సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా 141వ మేడే..723 కేంద్రాల్లో ఎర్రజెండా రెపరెపలు.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా  పెన్ సత్తా, మే 01:**చికాగో వీరుల త్యాగఫలం ప్రపంచ కార్మిక వర్గానికి దిక్సూచి అని, నాడు ఎనిమిది గంటల పనిదినం కోసం ప్రాణాలర్పించిన వారి స్ఫూర్తితో హక్కుల రక్షణకు సమరశీల పోరాటాలు సాగించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మికుల దినోత్సవం 141వ మేడే ఉత్సవాలు శుక్రవారం సిపిఐ, ఏఐటీయూసీ, అనుబంధ ప్రజా, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ప్రధాన కూడళ్లు, హమాలీ అడ్డలు, ఆటో స్టాండ్‌లు, భవన నిర్మాణ కార్మిక క్షేత్రాలు, యూనియన్, పార్టీ కార్యాలయాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సాబీర్ పాషా ఎర్రజెండాను ఎగురవేసి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పోస్టాఫీసు సెంటర్లో నిర్వహించిన భారీ ప్రదర్శన నిర్వహించారు. జెండావిష్కరణల అనంతరం జరిగిన సభల్లో సాబీర్ పాషా మాట్లాడుతూ కేంద్రంలోని పాలకులు కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ కార్మిక చట్టాలను నీరుగారుస్తున్నారని మండిపడ్డారు. దశాబ్దాల పోరాటాల ద్వారా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4 కోడ్లుగా మార్చి కార్మికులను బానిసలుగా మారుస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేయడం దేశ ప్రయోజనాలకు విఘాతమని, ఈ దుర్మార్గపు విధానాలపై కార్మికులు ఐక్యంగా పోరాడాలని కోరారు. మేడే స్ఫూర్తితో అన్యాయమైన విధానాలను ఎదిరించి, పని భద్రత, కనీస వేతనాల సాధన కోసం మరో పోరాట దశకు కార్మిక వర్గం సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా వ్యాపితంగా 723 కేంద్రాల్లో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించి చికాగో అమరవీరుల త్యాగాలు గుర్తుచేసుకున్నామని, కార్మికవర్గ పోరాటాలకు ఈ ఉత్సవాలు దోహద పడతాయన్నారు. కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా నాయకులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, వాసిరెడ్డి మురళి, కందుల భాస్కర్, కంచర్ల జమలయ్య, గెద్దాడు నగేష్, ఎస్ కె ఫహీమ్, కె రత్నకుమారి, భూక్యా శ్రీనివాస్, నేరెళ్ల రమేష్, రాంచందర్, పొలమూరి శ్రీనివాస్, భాగం మాధవరావు, యూసుఫ్, పిడుగు శ్రీనివాస్, ధనలక్ష్మి, కూరపాటి సుధాకర్, ధర్మరాజు, జహీర్, షాహీన్, మద్దాల హరిత, దాసరి శ్రీనివాస్, అస్మత్, ఏ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రామిక శక్తికి వందనం దేశ ప్రగతికి అభివందనం.

**అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ ఎండి షర్ఫుద్దీన్ అధ్యక్షతన ప్రపంచ కార్మిక దినోత్సవ మే డే వేడుకలు.**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా, మే 01:**కార్మిక,ఉపాధి,శిక్షణ కర్మాగారాల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు. అసోసియేషన్ హాల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని క్లాత్ మర్చంట్ అండ్ వెల్ఫేర్ కార్మిక ,ఉపాధి,శిక్షణ కర్మాగారాల శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అంకిత్ ఐ ఎ యస్ ఆదేశాల మేరకు శుక్రవారం ప్రపంచ కార్మిక దినోత్సవం అయిన మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ ఎండి షర్ఫుద్దీన్ మాట్లాడుతూ కార్మికుల హక్కులను సాధించుకున్న మేడే రోజు కార్మికులు ఎంతో సంతోషంగా జరుపుకునే పండుగ ఇది అన్నారు. కార్మికులకు తెలంగాణ భవన ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ద్వారా కల్పిస్తున్న పథకాలు విధివిధానాలను గురించి వివరించారు. ఐటిఐ ప్రిన్సిపాల్ రమేష్ మాట్లాడుతు కార్మిక శక్తిని పెంచాలని ఉద్దేశంతో సాంకేతిక నైపుణ్యంతో కలిగిన కార్మికులను తయారు చేయడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ పారిశ్రామిక శిక్షణ కేంద్రాలు నేటి యువతకు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నాయన్నారు. రానున్న విద్యా సంవత్సరంలో ఏ టి సి ఐ టి ఐలలో విద్యార్థులు అధిక సంఖ్యలో చేరి నైపుణ్యమైన శిక్షణ పొంది మంచి ఉద్యోగ ఉపాధి అవకాశాలను పొందాలన్నారు. అదేవిధంగా కొత్తగూడెం ఏటీసీ కి చెందిన అసిస్టెంట్ ట్రైనింగ్ ఆఫీసర్ డి హరీష్ కు ఉత్తమ సేవా అవార్డు అందించారు. కార్మికులు సైతం తమ హక్కులతో పాటు విధులను కూడా సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రభుత్వ ఐటిఐ ఏ టి సి లకు చెందిన ప్రిన్సిపాల్ ఆయా కళాశాల అడ్మిషన్లకు సంబంధించిన వివరాలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని సహాయ కార్మిక అధికారులు బి ఎన్ రాజు, పి వి కే శాస్త్రి, ఐటిఐ ప్రిన్సిపాల్ ధర్మచారి, రవి విద్య శాఖ నుండి పై శ్రీనివాస్ లతోపాటు వివిధ కార్మిక సంఘాల నాయలు నారటీ ప్రసాద్, బి పరమేశ్, లక్ష్మణ్ నాయక్, పొగుల కోటేశ్వర రావు, చందరరావు, నరసింహ రావు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మేడే ను ఘనంగా నిర్వహించుకున్న ఫిమాకం ఎంప్లాయిస్ యూనియన్.




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా, మే 01:**మేడే సందర్భంగా ఫిమాకం ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు కడారు వెంకటేశ్వరరావు యూనియన్ జనరల్ సెక్రెటరీ పి వి వి ఎస్ ఎన్ వి ప్రసాద్ ఆధ్వర్యంలో మేడేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులకు టీ షర్టులను యూనియన్ గుర్తుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి యూనియన్ సభ్యులు ఎం.వి చిరంజీవి రావు, కే నాగేశ్వరరావు, యాగయ్య తదితరులు పాల్గొని జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అదేవిధంగా కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జనరల్ సెక్రటరీ గడ్డం వెంకటేశ్వర్లు, ప్రెసిడెంట్ పాండవుల ఉపేందర్, లక్ష్మీనారాయణ, చంద్రరావు, ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కడారు వెంకటేశ్వరరావు, ఆధ్వర్యంలో ఎంప్లాయిస్ యూనియన్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జండాలను ఆవిష్కరించారు.
ఈ కార్యక్రమానికి ఆహ్వానితులు నల జాల సత్యనారాయణ, ఎస్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో సరుకులు పంపిణీ



**చింతకాని పెన్ సత్తా, మే 01: ప్రతినిధి.**చింతకాని మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్లో మే నెల మొత్తం. వేసవి సెలవులు దృష్ట్యా గర్భిణీ, బాలింతలకు ప్రీస్కూల్ పిల్లలకు 6-3 పిల్లలకి టి హెచ్ ఆర్ పంపిణీ చేసారు. అనంతరం ఏఎల్ఎంసి కమిటీ మీటింగ్ ఏర్పాటు చేసి కమిటీ సభ్యులకి సరుకులు పంపిణీ చేసే క్వాంటిటీ గురించి వివరించారు. ఎండాకాలంలో తీసుకునే జాగ్రత్తలు గురించి తల్లులకు వివరించారు.మరియు పిల్లలను బరువులు తీసి తల్లిదండ్రులకు పోషణ స్థాయి గురించి వివరించారు.గర్భిణీ బాలింతలకి ప్రీస్కూల్ పిల్లలకి సరుకులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో.. చింతకాని గ్రామ సర్పంచ్ కిలారు మనోహర్ బాబు, వార్డు సభ్యులు కిలారు బాబురావు,వేముల కొండలరావు (ఆకాష్ ),అంగన్వాడి టీచర్లు,ఆయాలు, తల్లిదండ్రులు,పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

# చింతకాని మండలంలో గ్రామ గ్రామాన ఘనంగా మేడే వేడుకలు

- **నాగలవంచ గ్రామంలో భారీ ర్యాలీ తీసిన సిపిఎం శ్రేణులు**
- **నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలి.. వత్సవాయి జానకి రాములు**

**చింతకాని పెన్ సత్తా, మే 01: ప్రతినిధి.**చింతకాని మండలంలోని సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో వాడ వాడల ఘనంగా మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్థానిక సిపిఎం కార్యాలయంలో సిపిఎం సీనియర్ నాయకులు వత్సవాయి జానకి రాములు, నాగులవంచ లో సిపిఎం సీనియర్ నాయకులు మునుకుంట్ల సుబ్బారావు జండా ఆవిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల చట్టాలను రద్దు చేయాలని ,కార్మిక కోడులను ప్రవేశపెట్టి కార్మికులకు అన్యాయం చేయాలని చూస్తుందన్నారు. నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దుచేసి, కార్మిక చట్టాలను అమలుపరచాలని అన్నారు.లేబర్ కోడ్ లను ప్రవేశపెట్టి కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను హరించాలని చూస్తుంది, ఆనాడు ఎనిమిది గంటల పని విధానం కనీస వేతన చట్టాన్ని కార్మికులు సాధించుకున్న హక్కులను హరింప చేస్తున్నారు. నేడు ప్రవేశపెట్టిన లేబర్ కోడుల వలన కార్పొరేట్ వ్యవస్థలకు బడా కంపెనీలకు లాభం చేకూర్చే విధంగా కార్మికులు 10 గంటల నుండి 12 గంటల పని విధానాన్ని , కార్మిక వితర హక్కులను అన్నిటిని హరింప చేస్తున్నాయి. అందుకని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన కార్మిక వ్యతిరేక చట్టాలను . నాలుగు లేబర్ కోడెలను రద్దుపరిచే వరకు కార్మికులందరూ ఐక్యంగా పోరాడి పట్టించుకోవాలన్నారు కార్మిక హక్కులను దక్కించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దేశ బోయిన ఉపేందర్, సిపిఎం సీనియర్ నాయకులు గడ్డం కోటేశ్వరావు, కొంపెల్లి శ్రీనివాసరావు, జాజాల నాగరాజు, మరికంటి రవి,నాగులవంచ సిపిఎం సీనియర్ నాయకులు మునుకుంట్ల సుబ్బారావు,రౌతు అప్పారావు, కందరబోయిన కొండలరావు, తోటకూరి వెంకనరసయ్య, ఆలస్యం రవి, బైరు రామయ్య, ఒఎ చిన్న మీరా, గంధం నాగార్జున లింగం సైదులు, గుమ్మడి నవీన్ అంబటి మధు. మొదలైన వారు మరియు కార్యకర్తలు సానుభూతి పరులు పాల్గొన్నారు





# వైభవంగా చెన్నకేశవుని బ్రహ్మోత్సవాలు.










**వలిగొండ మండలం పెన్ సత్తా, మే 01:**మండల పరిధిలోని అరూరు గ్రామంలో వెలిసిన శ్రీ భూనీళా గోదా సమేత శ్రీ చెన్నకేశవ స్వామి వార్షిక అధ్యాయన బ్రహ్మోత్సవాలు కన్నుల పండువగా జరుగుతున్నాయి ఈ వేడుకల్లో భాగంగా శుక్రవారం ఉ. 11 గంటలకు ధ్వజరోహం సా.8.30 ని.లకు శ్రీ భూనీళా సమేత చెన్నకేశవ స్వామి తిరు కళ్యాణ మహోత్సవాన్ని వేద పండితులు కీ.శే. వేదాంతం శ్రీనివాసాచార్యులు వారి కుమారులు కీ.శే.వేదాంతం వెంకటాచార్యులు వారి సోదరులు శ్రీమాన్ వేదాంతం శేషాచార్యులు. రాజసింహచార్యులు.వేదాంతం కృష్ణమాచార్యులు బృందంచే మంత్రోచ్చారణలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు ఈ సందర్భంగా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు అనంతరం బిజెపి సీనియర్ నాయకులు దేవనక అనురాధ అంజయ్య దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు స్వామివారి కల్యాణానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. స్థానిక ఉప సర్పంచ్ సత్యనారాయణ యాదవ్ భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సుక్క ముత్యాలు వార్డు మెంబర్లు గ్రామ చెందిన వివిధ పార్టీల నాయకులు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు

# అంబేద్కర్ భవనంలో గౌతమ బుద్ధుని జయంతి



**నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి. పెన్ సత్తా, మే 01:** సందర్భంగా ఘనంగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బీఎస్పీ నారాయణఖేడ్ అధ్యక్షులు అనుముల తుకారం మాట్లాడుతూ, గౌతమ బుద్ధుని సందేశాలు, ఆలోచనలు ఈ ప్రపంచానికే మార్గదర్శకాలని తెలిపారు. సమత, శాంతి, అహింస అనే సిద్ధాంతాలతో బుద్ధుడు సమాజానికి దారి చూపారని, ప్రతి ఒక్కరూ ఆయన చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర రజక సంఘం కన్వీనర్ ప్రశాంత్ నాయకులు నారాయణ కాశయ్య సిద్ధూ , కార్యకర్తలు, బుద్ధ భక్తులు పాల్గొని బుద్ధుని చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.

# సంగం గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం ఐకెపి సెంటర్లు ప్రారంభం.



ప్రారంభించిన వారు భూక్య భీమా నాయక్.

**వలిగొండ మండలం పెన్ సత్తా, మే 01:**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో ఉన్న సంఘం గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ఐకేపీ సెంటర్లు రెండు మార్కెట్ చైర్మన్ బీమా నాయక్ పాల్గొని ప్రారంభించినారు,మీడియా ద్వారా మాట్లాడుతూ రైతులు గిట్టుబాటు ధరకు మంచి సరియైన ధరకు ప్రభుత్వము నిర్ణయించిన ధరకు ఏ గ్రేడ్ రేటుకు అమ్ముకోవాలని దళారులను నమ్మి మోసపోవద్దని 48 గంటలలోనే రైతుల అకౌంట్లో డబ్బులు జమ అవుతాయని మార్కెట్లో ఏమన్నా సమస్యలు ఉంటే వెంటనే మాకు ఫిర్యాదు చేయవచ్చని మాట్లాడినారు,ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బాతరాజు ఉమా బాల నరసింహ పాశం సత్తిరెడ్డి బద్దం సంజీవరెడ్డి మరియు సంగం సర్పంచ్ తాడూరి లలిత లింగస్వామి వార్డు నెంబర్లు పాలకవర్గం మాజీ సర్పంచులు కీసరి రామిరెడ్డి కాసుల కృష్ణ గౌడ్ బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్ వరికుప్పల మల్లేశం ఐకెపి సెంటర్ ఒకటి నిర్వాహకులు అధ్యక్షులు పూసుకోరి రేణుక కార్యదర్శి లింగయ్య కోశాధికారి శ్రీలత ఇన్చార్జి పాలెం ధనమ్మ వి బి కే పెంటయ్య ఐకెపి సెంటర్ 2 నిర్వహకులు అధ్యక్షులు భార్గవి కార్యదర్శి సరిత ఇంచార్జి గంగాపురం అన్నపూర్ణ కోశాధికారి నీరజ గంగపురం నరేష్ తదితరులు రైతులు అధిక సంఖ్యలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.

# శ్రమ శక్తి అవార్డు అందుకున్న నల్ల స్వామి



**హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం పెన్ సత్తా, మే 01:**ప్రతి ఏడాది మే డే సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రతిష్టాత్మక "శ్రమ శక్తి అవార్డు" ఈసారి ధర్మసాగర్ మండలంలోని తాటికాయల గ్రామానికి చెందిన నల్ల స్వామికి లభించింది. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో కార్మిక శాఖా మంత్రి వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా ఈ అవార్డు అందజేశారు.
నల్ల స్వామి మూడు దశాబ్దాలుగా తాపీ మేస్త్రిగా పనిచేస్తూ భవన నిర్మాణ రంగంలో తన అనుభవాన్ని చాటుకుంటున్నారు. అదే సమయంలో కార్మిక సంఘంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ, కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. కార్మికుల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ముందుండే ఆయన సేవలను గుర్తిస్తూ ఈ అవార్డు అందించారు.

# జర్నలిస్ట్ కాలనీలో దొంగల బీభత్సం..

- **నగలు, డబ్బులు మాయం..**
- **కేసు నమోదు చేసిన పోలీసులు...**



**పెబ్బేరు పెన్ సత్తా, మే 01:**వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ పరిధిలోని జర్నలిస్ట్ కాలనీలో టీవీ5 రిపోర్టర్ విజయ్ ఇంట్లో కిరాయికి ఉంటున్న చింతకాయల నవీన్ యొక్క ఇంటి తాళం విరగొట్టి దొంగలు చొరబడి బంగారు, వెండి నగలు దొంగిలించారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఈ ఘటన జరిగింది.పెబ్బేరు ఎస్ఐ ఆధారాలు సేకరించి, దర్యాప్తు ముమ్మరం చేశారు.బాధితుడి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటేష్ గౌడ్ తెలిపారు.

# నేడు 148 వ మేడే కార్మికుల దినోత్సవం.

**సందర్భంగా ఉపా ది హామీ కార్మికులతో కేక్ కట్ చేసి కార్మిక దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేయుట జరిగింది.**

**వలిగొండ మండలం పెన్ సత్తా, మే 01:**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం, 1886 నాటి చికాగో పోరాటంగా మాత్రమే భావిస్తారు కానీ భారతదేశంలో కార్మికులు అనుభవిస్తున్న ఎన్నో హక్కులు చట్టాలకు మూలపురుషుడు డాక్టర్ బి.ఆర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కార్మిక చట్టాల రూపశిల్పి కార్మిక హక్కుల యోధుడిగా ఆయన చేసిన కృషిని ఈ సందర్భంగా మనం తప్పక గుర్తుంచుకోవాలని వికాలాంగుల హెల్పింగ్ సొసైటీ అధ్యక్షుడు సింగారం రమేష్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు నేరటి పురుషోత్తం మాట్లాడుతూ 8 గంటల పని విధానాన్ని చట్టబద్ధం చేశారు కార్మికులకు న్యాయబద్ధమైన కనీస వేతనం దక్కేలా చట్టాన్ని తీసుకోవచ్చారు కార్మికులకు వైద్యపరమైన సామాజిక భద్రత కల్పించారు. ఉపా ది హామీ కూలీలకు పీస్ వాల్యూ ఫోటోలు రద్దు చేయాలని ఈ సందర్భంగా కోరారు. దీనివలన కొంతమంది కన్నులు ఫోటోలు రాక కూలీలకు ఇబ్బంది కలుగుతుందని తెలియజేశారు. కాబట్టి కేంద్ర ప్రభుత్వం ఇట్టి విషయాలను గుర్తించి ఈ విధానాన్ని రద్దు చేసి కూలికి వచ్చిన వారికి కూలి ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో కొమ్మ గళ్ళ చంద్రయ్య, కొడాలి మాధవి ,గురుకు శ్వేత ,పంజాల వినోద, రజిని ,మమత, కావ్య ,భాగ్య, ఉపేంద్ర, లక్ష్మి ,యాదమ్మ మొదలగువారు పాల్గొన్నారు



# మొక్కజొన్న రైతులను ఆదుకోవాలి

- గ్రామంలోని రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు
- మొక్కజొన్న రైతులను ఆదుకోవాలి







**చింతకాని పెన్ సత్తా, మే 01: ప్రతినిధి.**దిక్కుతోచని పరిస్థితిలో భిక్కు బిక్కు మంటున్న నాగులవంచ రైతులు(గ్రామ రైతులు
గత నెల రోజుల క్రితం ఖాటాలు పూర్తయి లారీలు రాక కల్లాల్లో లాట్లు వేసిన మొక్కజొన్న బస్తాలు మరియు ఖాటాలు పూర్తికానటువంటి రైతులు నిన్న సాయంత్రం వచ్చిన గాలి దుమారం వలన వర్షం పడి ఎక్కడ తమ మొక్కజొన్న పంట ఆగమైతుందో అని ఆవేదన చెందినటువంటి పరిస్థితి.
ఈ ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్య వైఖరి మరి తప్పుడు విధానాలను విడనాడి తక్షణమే చిన్నమండవ గ్రామ మొక్కజొన్న రైతుల సమస్యలు పరిష్కరించాలని చిన్నమండవ గ్రామం మొక్కజొన్న రైతులు కోరడం జరుగుతుందిలి
అధికార పార్టీ చేతిలో ఉంచుకొని మొక్కజొన్న రైతుల కష్టాలు అర్థం కావడం లేదాలి
అధికార పార్టీ ఉంటే మీరు ఎరైతులు చేసింది ఏమిటి ??
ఏ టైంలో ఎలా ఉంటుందో వర్షం ఎప్పుడు వస్తుంది కూడా అర్థం కాక రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు

## తిర్లాపురం గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో సరుకులు పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ చాపల మడుగు వీరబాబు.



**చింతకాని పెన్ సత్తా, మే 01: ప్రతినిధి.**చింతకాని మండల పరిధిలో తిర్లాపురం అంగన్వాడి వాడి కేంద్రం లో మే నెల మొత్తం. వేసవి సెలవులు దృష్ట్యా గర్భిణీ, బాలింతలకు ప్రీస్కూల్ పిల్లలకు 6-3 పిల్లలకి టి హెచ్ ఆర్ పంపిణీ చేసారు. అనంతరం ఏఎల్ఎంసి కమిటీ మీటింగ్ ఏర్పాటు చేసి కమిటీ సభ్యులకి సరుకులు పంపిణీ చేసే క్వాంటిటీ గురించి వివరించారు. ఎండాకాలంలో తీసుకునే జాగ్రత్తలు గురించి తల్లులకు వివరించారు .మరియు పిల్లలను బరువులు తీసి తల్లిదండ్రులకు పోషణ స్థాయి గురించి వివరించారు.గర్భిణీ బాలింతలకి ప్రీస్కూల్ పిల్లలకి సరుకులు పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమంలో.. తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు , గ్రామ సెక్రెటరీ ఉషారాణి, అంగన్వాడి టీచర్ నాగ సీతారత్నం, మరీదు భూపతి రావు, మడిపల్లి సైదులు, చాపలమడుగు నాగమ్మ, చాపలమడుగు సైదులు, చాపల మడుగు సుష్మ, గోగుల అంజమ్మ, గోగుల విజయమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ వేడుకకి ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ కంచం ద్రౌపతి కోటేశ్వరరావు



**చింతకాని పెన్ సత్తా, మే 01: ప్రతినిధి.**మత్కేపల్లి గ్రామంలో ఎన్నో ఏళ్లుగా సొంతింటి కల కోసం ఎదురుచూసిన మొక్క రాములు -- భాగ్యమ్మ దంపతుల కల ఈరోజు నిజమైంది.
కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అందించిన "ఇందిరమ్మ ఇల్లు" పూర్తయ్యి, ఆ దంపతులు ఆనందోత్సాహాల మధ్య గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించారు.
ఈ శుభ సందర్భానికి గ్రామ సర్పంచ్ కంచం ద్రౌపతి ముఖ్య అతిథిగా హాజరై, దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.
పేదింటి కలను సాకారం చేసి, ఎన్నో ఏళ్ల ఆశలను నెరవేర్చిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఇందిరమ్మ కమిటీ చైర్మన్ కంచం కోటేశ్వరరావు కి మరియు గ్రామ కాంగ్రెస్ కమిటీ కి మొక్క రాములు దంపతులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు వలమల వెంకట్రామయ్య, బోల్లికొండ మధు, జిల్లపల్లి పెద్ద పుల్లయ్య, కొల్లి కవిత, మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సింశెట్టి శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బోలకొండ రామారావు, మాజీ సొసైటీ డైరెక్టర్ వలమల రామారావు, జూవీ పార్టీ నాయకులు పగడాల బాబురావు, కటికల రమేష్, అమరగా

# చిన్నమండవ గ్రామంలో ఘనంగా అంతర్జాతీయ కార్మిక దినోత్సవం

- కన్నుల పండువగా ఉత్సవశీ
- రెపరెపలాడి ఎర్రజెండా

**చింతకాని పెన్ సత్తా, మే 01: ప్రతినిధి.**చింతకాని మండలం చిన్నమండవ ఘనంగా మేడేలివేడుక ఈ సందర్భంగా సర్పంచ్ పర్చ రామచంద్రరావు మాట్లాడుతూ విశ్వంలో ప్రతిరోజూ ప్రతి పని సక్రమంగా జరుగాలంటే.అందుకు కారణం కార్మికుడే. కార్మికుడు తన చెమట చుక్కలను చిందించి, రక్త మాంసాలను కరిగించి పనిచేస్తేనే ఈ ప్రపంచం ముందుకు సాగుతుంది. వారి శ్రమకు తగిన గుర్తింపు ఇస్తూ జరుపుకునే పండుగే కార్మిక దినోత్సవం. 'మేడే కార్మికుల ఐక్యత, పోరాటాలకు నిదర్శనంగా నిలుస్తుంది. 'మే' డేను అంతర్జాతీయ కార్మిక దినోత్సవం అని కూడా పిలుస్తారని. కార్మిక క్షేత్రాలంటే ముందుగా గుర్తుకు వచ్చేవి సింగరేణి బొగ్గు గనులు, వాటిలో పని చేసే కార్మికులు అలాగే దేవా పూర్ సిమెంట్ కంపెనీ, జైపూర్ పవర్ ప్లాంట్‌తోపాటు సంఘటిత, అసంఘటిత కార్మికులు పని చేసే సంస్థలన్నీ గుర్తుకు వస్తాయని అన్నారు. ఆయా రంగాల కార్మికుల హక్కులను గుర్తు చేస్తూ ఉత్సవాలు జరుపుకునే రోజునే 'మే' డేగా పిలుస్తుంటారని అన్నారు.
కార్మికులు పోరాడి సాధించుకున్న రోజు....19వ శతాబ్దంలో పరిశ్రమల్లో పని చేసేందుకు అసంఖ్యా కంగా కార్మికుల అవసరం ఏర్పడింది. పెట్టుబడి దారులు శ్రామికులతో బానిసల్లాగా పని చేయించి అధిక లాభాలు పొందుతుండేవారు. కనీస వసతులైన తిండి, బట్ట, నివాసం వంటివి కల్పించకుండా కనీసం రోజుకు 16 నుంచి 20 గంట లు పని చేయించేవారు. పని స్థలాల్లో సరియైన గాలి, వెలుతురు ఉండేవి కావని దాంతో కొందరు కార్మికులు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయేవారని. ఈ పరిస్థితికి భిన్నంగా, శ్రమదోపిడీ నుంచి బయటపడేందుకు కార్మికులు తమ హక్కుల కోసం రక్తం చిందించి పోరాడి సాధించుకున్న రోజే 'మే' డే. కార్మికుల శ్రమకు తగిన గుర్తింపు ఇస్తూ ఎనిమిది గంటల పని దినం అమల్లోకి రావడంతో జరుపుకునే పండుగే కార్మిక దినోత్సవంగా జరుపుకుంటామని అన్నారు..

**హక్కుల సాధన కోసం అలుపెరగని పోరాటం....**

'మే' డే ఒక చారిత్రాత్మక చైతన్య దినం. చికాగోలో ఉన్న కొంత మంది ప్రాణత్యాగం చేసి ప్రపంచంలోని కార్మిక వర్గాలకు కొత్త వెలుగును ప్రసాదించిన రోజు. ప్రజల శ్రమను రోజుల తరబడి దోచుకున్న సమయంలో మేమూ మనుషులమే...మా శక్తికి కూడా పరిమితులుంటాయి..ఈ చాకిరీ మేం చేయలేమని పనిముట్లు కింద పడేసి ఎనిమిది గంటల పని దినం కోసం పోరాడి చివరకు ప్రాణాలను సైతం తృణ ప్రాయంగా త్యజించడం కార్మిక వర్గ పోరాట పటిమకు నిదర్శనం. 24 గంటలలో ఎనిమిది గంటలు పని, ఎనిమిది గంటలు విశ్రాంతి, ఎనిమిది గంటలు రిక్రియేషన్ అన్న పద్ధతిని కార్మికులు పోరాటం ద్వారా సాధించుకున్నారు. చికాగో పోరాటం కంటే ముందే భారత దేశంలో కలకత్తాలో కార్మికులు నిర్ణీత పని గంటల కోసం హౌరా రైల్వే స్టేషన్‌లో 1862లో సమ్మె చేశారు. అప్పటి వరకు రైల్వే కార్మికులు 10 గంటలు పని చేసేవారు. అయితే ఆ పోరాటం విస్తృత స్థాయిలో ప్రజా పోరుగా మారకపోవడంతో ఉద్యమ స్వరూపాన్ని అందుకో లేదు. 1920లో ట్రేడ్ యూనియన్ ఏర్పడటం మూలంగా అప్పటి నుంచే కార్మికవర్గంలో చైతన్యం పెరగడం మొదలైంది. 1923లో మొదటిసారిగా భారత దేశంలో 'మే' డేను పాటించారని. అప్పటి నుంచి ప్రతి యేడు కార్మికులు ఐక్యంగా 'మే' డేను పాటిస్తున్నారు. 1985 తర్వాత చోటు చేసుకున్న ప్రైవేటైజేషన్, లిబరలైజేషన్, గ్లోబలైజేషన్ పరిణామాల వల్ల అసంఘటిత కార్మిక వర్గాలు కార్మిక చట్టాల అమలుకు నోచు కోవడం లేదు. మార్కెట్‌లో శక్తులు ఎక్కడ శ్రమను దోచుకునే అవకాశం ఉందో అక్కడే కంపెనీలు పెట్టేవారు. అమెరికాలో ఉన్న కంపెనీలు అక్కడ ప్రజా చైతన్యం ఉన్నది కాబట్టి. కార్మిక చట్టాలు అమలుకానటువంటి ఇండియాలో కంపెనీలు పెడుతూ కార్మికులతో 10 నుంచి 12 గంటల వకు పని చేయించేవారు. ఇప్పటికీ దేశంలో అక్కడక్కడ ఈ శ్రమ దోపిడీ కళ్లకు గట్టినట్లు కనిపిస్తుంటుంది. వివిధ రంగాల్లో విద్యావంతులైన యువత నేడు అధిక శ్రమదోపిడీకి గురవుతూనే ఉన్నారు.
పెట్టుబడిదారీ వ్యవస్థ ఉన్నంత వరకు శ్రమదోపిడీ సర్వసా?ధారణం. కార్మిక చట్టాలను పారిశ్రామిక రంగంలో అమలు కోసం పోరాటం అవసరం. కార్మిక చట్టాలు అమలు చేయబోమని పాలక వర్గాలు బహుళజాతి కంపెనీలకు హామీలిస్తూ దేశంలోకి స్వాగతిస్తున్నాయి. అసంఘటిత రంగంలో అయితే ఇది మరింతగా విస్తరించింది. ప్రభుత్వాలు కాంట్రాక్టు, పార్ట్‌టైం ఉద్యోగాల పేరుతో ప్రవేశపెట్టిన ఔట్ సోర్సింగ్ విధానంలోనూ కార్మిక చట్టాల నియమాలు అమలు కావ డం లేదు. పైగా ప్రభుత్వరంగంలో పనిచేసే ఉద్యోగుల సంఖ్యను తగ్గిస్తూ కాంట్రాక్టీరణ చేపడుతున్నారు. ప్రైవేటీకరణ పెరిగిన కొద్దీ సర్వీసు భద్రత తగ్గుముఖం పడుతోంది. ఫలి తంగా శ్రమదోపిడీ పెరుగుతోంది. ప్రపంచీకరణ వల్ల వందల ఏళ్ల క్రితం సాధించిన కనీస డిమాండ్లు కూడా నేడు అమలు కు నోచుకోవడం లేదు. ప్రపంచ వ్యాప్తంగా 1886లో ఆరంభమైన ఈ ఉద్యమం నేడు 140 ఏళ్ల పండుగ జరుపుకోవడం జరుగుతుందని సర్పంచ్ రామచంద్రరావు అన్నారు . ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్స్ గుండ్ల బేబీ రాణి ,గుండ్ల భద్రమ్మ తుపాకుల లక్ష్మీనారాయణ, దారెల్లి నాగరాజు ,సోంపోగు ఏసోబు అంజయ్య, గంటల స్వామి దాసు ,కోటయ్య , జొన్నలగడ్డ పులరావు, వల్లపట్ల వెంకయ్య సైదులు, తంగిరాల తిరుపయ్య,పాల్గొన్నారు ..



## శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న చింతకాని మండలం నాయకులు.



**చింతకాని పెన్ సత్తా, మే 01: ప్రతినిధి.**తుమ్మలమ్మ చెరువు వద్ద కొలువుదీరిన శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా కళ్యాణమునకు హాజరై. మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న. చింతకాని గ్రామం మాజీ సర్పంచ్ మరియు ఖమ్మం జిల్లా మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్ గౌడ్ దేవదాయ శాఖ అధ్యక్షులు తోటకూరి వెంకటేశ్వరరావు చెన్నై కేశవ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ ఎండపల్లి శ్రీనివాసరావు కిసాన్ సేల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు సౌజన్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్రానపు రామయ్య పెద్ద గౌండ్ల వెంకటనారాయణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్.... మొక్కజొన్నల చేలకు మంటలు..



**చింతకాని పెన్ సత్తా, మే 01: ప్రతినిధి** చింతకాని గ్రామంలో నిద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగి మొక్కజొన్న పంటచేలకు అంటుకోవడంతో ఈదురు గాలులకు మంటలు చెలరేగి బీభత్సం సృష్టించడం వలన తోటి రైతుల మొక్కజొన్న కంకు కాలిపోతున్న సమయంలో చింతకాని గ్రామానికి చెందిన రైతు దేశ బోయిన వెంకటేశ్వర్లు s/o పుల్లయ్య ఇతను చెల్లించి అతనికి ఉన్నటువంటి ట్రాక్టర్ సహాయంతో మిగతా పంటచేలకు కూడా ఈ మంటలు వెళ్లకుండా ఆపే ప్రయత్నం చేయగా అతను నడుపుతున్నటువంటి ట్రాక్టర్ అకస్మాత్తుగా డీజిల్ అయిపోవడంతో ఒక్కసారిగా ఆగిపోగా అంతలోనే మంటలు క్షణాల వ్యవధిలో ట్రాక్టర్ ను చుట్టుముట్టడంతో అతను హుటా హుటీగా తను ప్రాణాలను కాపాడుకోవడం కోసం ట్రాక్టర్ను వదిలి వెళ్ళగా ట్రాక్టర్ పూర్తిగా అగ్నికి ఆహుతి కావడం జరిగినది దయచేసి ప్రభుత్వం వారు జరిగిన చర్యను గమనించి పంట నష్టం జరిగిన రైతులకు ట్రాక్టర్ నష్టపోయిన రైతుకు సహాయ చర్యలను చేపట్టవలసినదిగా రైతుల తరపున ప్రభుత్వం వారికి విజ్ఞప్తి చేయడం జరుగుతున్నది.

# మేడ్చల్ మల్కాజ్గిరి కలెక్టరేట్లో మే డే వేడుకలు

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పెన్ సత్తా, మే 01:**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మే డే)ను ఘనంగా నిర్వహించారు.సమాజ నిర్మాణంలో కార్మికుల అపారమైన సేవలను స్మరించుకుంటూ, వారి కృషికి గౌరవం తెలియజేశారు. జిల్లా కలెక్టర్ ఠ జిల్లా మేజిస్ట్రేట్ మిక్కిలినేని మనూ చౌదరి, ఐ.ఏ.ఎస్., ఈ సందర్భంగా కార్మికులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఫైజాన్ అహ్మద్, ఐ.ఏ.ఎస్., అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కూడా కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి కృషి దేశ ఆర్థికాభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణ, న్యాయమైన వేతనాలు, సురక్షితమైన పనివాతావరణం కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. కార్మిక సంక్షేమం కోసం జిల్లా పరిపాలన కట్టుబడి ఉందని పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ, కార్మిక సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అమలు చేయడం, కార్మికుల జీవిత స్థితిగతులను మెరుగుపరచడం అత్యంత ముఖ్యమని అన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన వారిని సన్మానించారు. అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ అంజనేయులు,ఈఎస్ఐ విభాగానికి చెందిన డా. కనక దుర్గాదేవి, ఐటీఐ మెడ్చల్ ప్రిన్సిపాల్ హనుమా నాయక్, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ మనోహర్ రెడ్డి ని ప్రశంసిస్తూ సత్కరించారు. అదనంగా, బాల కార్మికత్వం నుండి రక్షించబడిన మరియు ప్రస్తుతం విద్యను అభ్యసిస్తున్న కుమారి మీనా ను "బెస్ట్ చైల్డ్ సర్వైవర్"గా గుర్తించి సత్కరించారు. ఆమె పట్టుదల మరియు విద్యపై ఆసక్తిని అధికారులు అభినందించారు. అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం నుండి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ లక్ష్మీపతి



కార్మిక సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని వివరించారు.ఎంప్లాయ్మెంట్ ఆఫీసర్ శ్రీమతి రాధిక నైపుణ్యాభివృద్ధి మరియు ఉపాధి అవకాశాల పెంపుపై దృష్టి పెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్లు సాయి సుమన్ పి. మరియు అంజనేయులు కార్మికులకు కొత్త కార్మిక చట్టాలు (లేబర్ కోడ్స్) మరియు ఉద్యోగుల హక్కుల గురించి వివరణ ఇచ్చారు. వారు కార్మికులు తమ హక్కులు, సంక్షేమ పథకాలపై అవగాహన కలిగి ఉండడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. జిల్లాలో కార్మికులకు అవగాహన కల్పించేందుకు మే 02 నుండి మే 10 వరకు ప్రత్యేక అవగాహన శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిబిరాలలో కార్మిక చట్టాలు, భద్రతా ప్రమాణాలు, సంక్షేమ పథకాలపై విస్తృతంగా అవగాహన కల్పించబడుతుంది.

# పోస్టాఫీసులో అకౌంట్ ఉందా..? మారిన ఈ రూల్స్ గురించి మీకు తెలుసా..?




పోస్టాఫీసుల్లో డబ్బు దాచుకునే సామాన్యులకు కేంద్ర ప్రభుత్వం కీలకమైన మార్పులను ప్రకటించింది. ఆదాయపు పన్ను రూల్స్-2026 అమల్లోకి రావడంతో.. ఏప్రిల్ 1 నుండి పోస్టాఫీసు లావాదేవీల తీరు పూర్తిగా మారిపోయింది. ఇకపై పోస్టాఫీసులో ఖాతా తెరవాలన్నా, డబ్బు డిపాజిట్లు విత్‌డ్రాయల్స్ చేయాలన్నా పాన్ కార్డు తప్పనిసరి చేస్తూ డిపార్ట్‌మెంట్ ఆఫ్ పోస్ట్స్ కొత్త ఆదేశాలు జారీ చేసింది. మరీ ముఖ్యంగా పెద్ద పేమెంట్స్ చేయాలంటే పాన్ తప్పనిసరి. పారదర్శకతను పెంచడం, పన్ను ఎగవేతలను అరికట్టడమే లక్ష్యంగా ఈ మార్పులు తీసుకొచ్చింది.

ఈ కొత్త రూల్స్ ప్రకారం.. ఒకవేళ డిపాజిటర్ వద్ద పాన్ కార్డు లేకపోతే, దానికి బదులుగా 'ఫామ్ నంబర్ 97' సమర్పించాల్సి ఉంటుంది. గతంలో పాన్ లేని వారు ఫామ్-60 వాడేవారు. కానీ ఇప్పుడు దాని స్థానంలో ఫామ్-97, 98లను ప్రవేశపెట్టారు. ఇందులో డిపాజిటర్ పేరు, చిరునామా, లావాదేవీ వివరాలను స్పష్టంగా అందించాలి. ఈ ఫామ్‌తో పాటు సపోర్టింగ్ డాక్యుమెంట్లను కూడా జత చేయాలి. ఈ ఫామ్‌లను పోస్టాఫీసులు 6 సంవత్సరాల పాటు భద్రపరచాల్సి ఉంటుంది.

మరో కీలక మార్పు ఏమిటంటే.. వడ్డీ ఆదాయంపై టీడీఎస్ కట్ అవ్వకుండా ఉండేందుకు గతంలో వాడే ఫామ్ 15+, 15ఎలను రద్దు చేశారు. వీటి స్థానంలో ఇప్పుడు ఒకే ఒక్క 'ఫామ్ 121' తీసుకురాబడింది. తమ వార్షిక ఆదాయం పన్ను పరిమితి కంటే తక్కువగా ఉండి, పన్ను మినహాయింపు కోరుకునే వారు ఈ ఫామ్ 121ను ప్రతి ఆర్థిక సంవత్సరానికి విడిగా సమర్పించాలి. సిస్టమ్ అప్‌డేట్ అయ్యే వరకు పాత ఫామ్‌లు కొనసాగినప్పటికీ.. త్వరలోనే ఫామ్ 121 పూర్తిస్థాయిలో అమల్లోకి వస్తుంది.

ట్రాన్సాక్షన్స్ రిపోర్టింగ్ విషయంలో కూడా గడువులను కఠినతరం చేశారు. సెప్టెంబర్ 30 వరకు జరిగిన డిక్లరేషన్లను అక్టోబర్ 31 లోపు, అలాగే మార్చి 31 వరకు వచ్చిన వాటిని ఏప్రిల్ 30 లోపు రిపోర్ట్ చేయాలని పోస్టాఫీసులకు సూచించారు. ఈ రూల్స్ వల్ల పోస్టాఫీసు సేవింగ్ స్కీమ్స్ మరింత క్రమబద్ధీకరించబడతాయి. సామాన్యులు కూడా తమ ఆర్థిక లావాదేవీల విషయంలో డాక్యుమెంటేషన్‌పై మరింత అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఏర్పడింది. లేదంటే పన్ను మినహాయింపులు పొందడంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది.

# అమెరికాలో పెట్రోల్ సెగ.. యుద్ధంతో భారీగా పెరిగిన రేట్లపై ప్రజలు ఆగ్రహం

అమెరికా వీధుల్లో ఇప్పుడు యుద్ధ సెగ కనిపిస్తోంది. ఇరాన్ యుద్ధం మొదలై 8 వారాలు గడుస్తున్న వేళ సామాన్యుడి జేబుకు తగులుతున్న ఇంధన మంటలు ఎక్కువ ఆందోళన కలిగిస్తున్నాయి. అగ్రరాజ్యంలో ఇంధన ధరలు ఆకాశాన్నంటడంతో అమెరికన్ల జీవనశైలి ఒక్కసారిగా మారిపోయింది. కేవలం వారం రోజుల్లోనే ధరలు 35 సెంట్లు పెరగడం అందరినీ ఆందోళనకు గురిచేస్తోంది.

ప్రస్తుతం అమెరికాలో గ్యాలన్ పెట్రోల్ సగటు ధర 4.40 డాలర్లు అంటే సుమారు రూ.365 చేరింది. ఇది నాలుగేళ్లలో గరిష్ట స్థాయి. "కారులో గ్యాస్ కొట్టించుకోవాలా? లేక ఇంట్లోకి ఆహారం కొనాలా?" అనే క్లిష్టమైన నిర్ణయాలు తీసుకోవాల్సిన పరిస్థితి సామాన్య ప్రజలకు ఎదురవుతోంది. ముఖ్యంగా కాలిఫోర్నియా వంటి రాష్ట్రాల్లో ధర గ్యాలన్‌కు 6 డాలర్లు దాటేసింది. రేటు కొద్దిగా తక్కువ ఉన్న స్టేషన్ల దగ్గర వాహనదారులు గంటల తరబడి క్యూ కడుతున్న దృశ్యాలు అక్కడ పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతున్నాయి.

కేవలం పెట్రోల్ మాత్రమే కాదు, డీజిల్ ధరలు గ్యాలన్‌కు దాదాపు 2 డాలర్లు పెరగడం ఆర్థిక వ్యవస్థను దెబ్బతీస్తోంది. ట్రక్కులు, రవాణా వాహనాలు, వ్యవసాయ యంత్రాలకు డీజిల్ అవసరం. దీంతో రవాణా ఖర్చులు పెరగడంతో కిరాణా షాపుల్లో సరుకుల ధరలు రెట్టింపు అయ్యాయి. డెలివరీ సర్ ఛార్జీలు పెరిగాయి. తాము ఆ భారాన్ని కస్టమర్లపై వేయక తప్పదు.. ఇది సింపుల్ మ్యాథ్స్ అంటూ వాషింగ్టన్‌కు చెందిన ఒక వ్యాపారి పేర్కొన్నారు.

ఈ ధరల పెరుగుదలకు ప్రధాన కారణం ఇరాన్ యుద్ధం అలాగే స్ట్రెయిట్ ఆఫ్ హోర్ముజ్ వద్ద నెలకొన్న ఉద్రిక్తతలే. ప్రపంచ ముడి చమురు రవాణాలో ఈ మార్గం అత్యంత కీలకం. అమెరికా




దిగ్బంధం, యుద్ధం కారణంగా ఇక్కడి నుండి చమురు సరఫరా ఆగిపోతుందనే భయంతో అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ ధరలు భగ్గుమంటున్నాయి.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాత్రం దీనిపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. యుద్ధం ముగియగానే గ్యాస్ ధరలు రాయిలా కిందికి పడిపోతాయని హామీ ఇచ్చారు. అయితే మార్కెట్ విశ్లేషకులు మాత్రం మరోలా చెబుతున్నారు. యుద్ధం ఆగిపోయినా, సప్లై వ్యవస్థలు మళ్లీ సాధారణ స్థితికి రావడానికి, ఇంధన మార్కెట్ స్థిరపడటానికి కనీసం ఏడాది

సమయం పడుతుందని అంచనా వేస్తున్నారు.

సమ్మర్ వెకేషన్స్ సీజన్ దగ్గరపడుతున్న వేళ.. అమెరికన్లు తమ జర్నీ ప్లాన్స్ రద్దు చేసుకుంటూ ఇంటికే పరిమితమవుతున్నారు. యుద్ధం సరిహద్దుల్లోనే కాక ప్రతి అమెరికన్ వంటగదిలోనూ సెగలు పుట్టిస్తోంది ఇప్పుడు.

# యుద్ధంలోనూ తగ్గని వసూళ్ల జోరు: రూ.2 లక్షల 43వేల కోట్లతో జీఎస్టీ ఆల్‌టైమ్ రికార్డు

ప్రపంచవ్యాప్తంగా యుద్ధ మేఘాలు కమ్ముకున్నా, మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నా భారత ఆర్థిక వ్యవస్థ మాత్రం 'తగ్గేదే లే' అంటోంది. తాజాగా విడుదలైన జీఎస్టీ వసూళ్ల లెక్కలు దేశ ఆర్థిక పటుత్వాన్ని మరోసారి ప్రపంచానికి చాటిచెప్పాయి. 2026 ఏప్రిల్ నెలలో మునుపెన్నడూ లేని విధంగా అత్యధిక వసూళ్లతో కొత్త రికార్డు నమోదైంది.

కేంద్ర ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసిన డేటా ప్రకారం.. ఏప్రిల్ నెలలో స్థూల జీఎస్టీ వసూళ్లు ఏకంగా రూ.2 లక్షల 43వేల కోట్లకు చేరాయి. గత ఏడాది ఏప్రిల్‌లో నమోదైన రూ.2లక్షల 23వేల కోట్లతో పోలిస్తే ఇది 8.7 శాతం వృద్ధి. అంతర్జాతీయంగా యుద్ధ వాతావరణం నెలకొన్నప్పటికీ, దేశీయంగా వినియోగం, ఆర్థిక కార్యకలాపాలు జోరుగా సాగుతున్నాయని లెక్కలు నిరూపిస్తున్నాయి.

**దిగుమతుల జోరు.. పెరిగిన నెట్ రెవెన్యూ**

ఈ రికార్డు వసూళ్లలో దిగుమతుల వాటా భారీగా ఉంది. దిగుమతుల ద్వారా వచ్చే స్థూల ఆదాయం 25.8 శాతం పెరిగి రూ. 57వేల 580 కోట్లకు చేరుకుంది. ఇక రిఫండ్‌లను మినహాయించిన




తర్వాత నికర జీఎస్టీ వసూళ్లు రూ.2లక్షల11 వేల కోట్లుగా నమోదయ్యాయి. గత ఏడాదితో పోలిస్తే నికర వసూళ్లలో 7.3 శాతం వృద్ధి కనిపిస్తోంది. ముఖ్యంగా దిగుమతులపై నికర రాబడి 42.9 శాతం మేర పెరగడం విశేషం.

**రిఫండ్‌ల పంపిణీలోనూ వేగం..**

ప్రభుత్వం కేవలం వసూళ్లపైనే కాకుండా, వ్యాపారులకు చెల్లించాల్సిన రిఫండ్‌ల విషయంలోనూ అంతే వేగంగా వ్యవహరించింది. ఈ నెలలో రిఫండ్‌ల పంపిణీ ఏకంగా 19.3 శాతం పెరిగి రూ.31వేల 793 కోట్లకు చేరింది. దేశీయ వసూళ్లు రూ.లక్షా 85వేల కోట్లతో 4.3 శాతం పెరుగుదలను నమోదు చేశాయి.మార్చి నెలలో కూడా రూ.లక్షా 78వేల కోట్ల నికర వసూళ్లతో జీఎస్టీ తన జోరును చూపించింది. ఇక పూర్తి ఆర్థిక సంవత్సరం 2025-26ను పరిశీలిస్తే, స్థూల జీఎస్టీ ఆదాయం 8.3 శాతం పెరిగి రూ. 22లక్షల 27వేల కోట్లకు చేరింది. మహారాష్ట్ర, కర్ణాటక, గుజరాత్ వంటి ప్రధాన రాష్ట్రాలు ఈ వసూళ్లలో సింహభాగాన్ని కలిగి ఉన్నాయి. యుద్ధ కాలంలోనూ భారత్ ఇలాంటి అద్భుతమైన వసూళ్లను సాధించడం ఆర్థిక నిపుణులను ఆశ్చర్యపరుస్తోంది.

## ఫేస్‌బుక్ సీఈఓ జూకర్‌బర్గ్ సంచలన నిర్ణయం : మే 20 నుండి కొత్త రౌండ్ లేఆఫ్స్ స్టార్ట్




ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటా మరోసారి ప్రపంచవ్యాప్తంగా తన ఉద్యోగులకు షాకింగ్ విషయం చెప్పింది. కంపెనీ వ్యాపారం స్థిరంగా సాగుతున్నప్పటికీ, AIలో పెట్టుబడులు పెంచుతున్న క్రమంలో భారీగా లేఆఫ్స్ ఉంటాయని ప్రకటించింది. మే 20 నుంచి సుమారు 10 శాతం మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు సంస్థ వెల్లడించింది. ఈ కోతలు ఇక్కడితో ఆగిపోవని.. 2026 నాటికి మొత్తం ఉద్యోగుల్లో 20 శాతం మందిపై వేటు పడే అవకాశం ఉందనే వార్తలు మెటా వర్గాల్లో ఆందోళన కలిగిస్తున్నాయి.

మెటా చీఫ్ పీపుల్ ఆఫీసర్ జానెల్ గేల్ ఉద్యోగులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. భవిష్యత్తులో మరిన్ని లేఆఫ్స్ ఉండవని గ్యారెంటీ ఇవ్వలేమని కుండబద్దలు కొట్టారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో కంపెనీ నిలదొక్కుకోవాలంటే ఖర్చులను నియంత్రించుకోవాలని, వ్యాపార ప్రాధాన్యతలను బట్టి టీమ్‌లను మార్చాల్సి ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. కొంతమందికి వేరే విభాగాల్లో అవకాశం కల్పించినప్పటికీ, చాలామంది ఉద్యోగాలకు ముప్పు పొంచి ఉందని తెలుస్తోంది.

ఈ లేఆఫ్స్‌పై మెటా అధినేత మార్క్ జూకర్ బర్గ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కారణంగానే ఈ ఉద్యోగాల తొలగింపు జరుగుతోందన్న వార్తలను ఆయన ఖండించారు. AI మౌలిక సదుపాయాల కోసం భారీగా పెట్టుబడులు పెట్టడం వల్ల ఆర్థికంగా ఒత్తిడి పెరుగుతోందని అంగీకరించారు. తమకు రెండు ప్రధాన ఖర్చులు ఉన్నాయని.. ఒకటి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, రెండు ఉద్యోగుల జీతభత్యాలని చెప్పారు. ఒకదానిపై ఎక్కువ పెట్టుబడి పెట్టాలనుకుంటే, రెండో దానిపై తగ్గించక తప్పదని జూకర్ బర్గ్ పేర్కొన్నారు.ముఖ్యంగా కంపెనీని 'డౌన్ సైజ్' చేయడం లేదా పరిమాణాన్ని తగ్గించడం ద్వారా ఎఫిషియన్సీని పెంచుకోవాలని జూకర్ బర్గ్ భావిస్తున్నారు. కంపెనీ ఎదుగుదలతో పాటు దాని సామర్థ్యం మధ్య సమతుల్యత కోసం సరైన సంఖ్యలో ఉద్యోగులను ఉంచుకోవాలని నాయకత్వం నిర్ణయించిందని తెలిపారు. 2026 నాటికి AIపరిశోధనల కోసం దాదాపు 125 నుండి 145 బిలియన్ డాలర్ల వరకు ఖర్చు చేయాలని మెటా లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం మెటాలో ప్రపంచ వ్యాప్తంగా 77వేల మందికి పైగా ఉద్యోగులు ఉన్నారు. భవిష్యత్తు అస్పష్టంగా ఉందని, రాబోయే కొన్నేళ్లలో ఏం జరుగుతుందో తమకే తెలియదని జూకర్ బర్గ్ వ్యాఖ్యానించడం ఉద్యోగుల్లో భయాన్ని పెంచింది. ఈ క్రమంలో కంపెనీ అంతర్గత డేటాను AI ట్రైనింగ్ కోసం వాడుతున్నారని వస్తున్న వార్తలపై ఉద్యోగులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మొత్తంమీద టెక్ దిగ్గజం మెటాలో ఉద్యోగుల భవిష్యత్తు ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారిందని చెప్పుకోవచ్చు.

## అసలు క్రెడిట్ కార్డ్ లిమిట్ ఎలా డిసైడ్ చేస్తారో తెలుసా? పెంచుకోవటం కుదురుతుందా?




ప్రస్తుత కాలంలో క్రెడిట్ కార్డు ఒక ఆర్థిక ఆయుధంగా మారింది. డెబిట్ కార్డుతో పోలిస్తే రివార్డు పాయింట్లు, క్యాష్‌బ్యాక్ ఆఫర్లు, ఈఎమ్‌ఐ ఆఫర్లు ఉండటంతో చాలామంది తమ రోజువారీ అవసరాల కోసం వీటిపైనే ఆధారపడుతున్నారు. క్రెడిట్ కార్డు వాడకం ఒక వరం కావాలన్నా.. శాపం కాకూడదన్నా దాని లిమిట్ వెనుక ఉన్న రహస్యాలను తెలుసుకోవడం చాలా ముఖ్యం.

**క్రెడిట్ లిమిట్ అంటే ఏమిటి? ఎవరు నిర్ణయిస్తారు?**

ప్రతి క్రెడిట్ కార్డుకు ఒక స్పెండింగ్ లిమిట్ ఉంటుంది. ఈ పరిమితిని బ్యాంకులు గుడ్డిగా నిర్ణయించవు. మీ నెలవారీ ఆదాయం, మీరు చేసే ఉద్యోగ స్వభావం, జాబ్ స్టెబిలిటీ ఆధారంగా బ్యాంకులు ఈ లిమిట్‌ను ఫిక్స్ చేస్తుంటాయి. మంచి జీతం, స్థిరమైన ఉద్యోగం ఉన్నవారికి బ్యాంకులు ఎక్కువ లిమిట్ ఇచ్చేందుకు ఉత్సాహం చూపుతాయి.

**క్రెడిట్ స్కోర్:**

మీకు ఎంత లిమిట్ ఇవ్వాలనేది నిర్ణయించడంలో క్రెడిట్ స్కోర్ కీలక పాత్ర పోషిస్తుంది. గతంలో మీరు తీసుకున్న అప్పులను ఎలా చెల్లించారు? సకాలంలో బిల్లులు కట్టారా? వంటి విషయాలను ఈ స్కోర్ తెలియజేస్తుంది. స్కోర్ బాగుంటే అధిక లిమిట్ లభించడమే కాకుండా.. భవిష్యత్తులో హోమ్ లోన్, కార్ లోన్ తీసుకునేటప్పుడు తక్కువ వడ్డీ రేట్లకే రుణం లభించే అవకాశం ఉంటుంది.

**ఖర్చు చేసే తీరుపై ఒక కన్నేయండి..**

మీరు కార్డును ఎలా వాడుతున్నారు అనే అంశాన్ని బ్యాంకులు నిశితంగా గమనిస్తుంటాయి. కార్డు లిమిట్ మొత్తం వాడేస్తున్నారా లేదా మితంగా వాడుతున్నారా అనేది మీ ఆర్థిక క్రమశిక్షణకు అద్దం పడుతుంది. క్రమం తప్పకుండా బిల్లులు చెల్లించేవారికి బ్యాంకులు తమంతట తామే లిమిట్‌ను పెంచుతుంటాయి. అదే సమయంలో అప్పుడప్పుడు చెల్లింపులు ఆలస్యం చేస్తే.. ఉన్న లిమిట్‌ను కూడా తగ్గించే ప్రమాదం ఉంది.

**30 శాతం రూల్..**

ఆర్థిక నిపుణులు ఇచ్చే కీలకమైన సలహా ఏమిటంటే.. క్రెడిట్ కార్డు లిమిట్‌లో కేవలం 30 శాతం మాత్రమే వాడాలని. ఉదాహరణకు కార్డు లిమిట్ రూ.లక్ష ఉంటే.. అందులో రూ.30 వేలకు మించకుండా వాడుకోవటం బెటర్. దీనినే 'క్రెడిట్ యుటిలైజేషన్ రేషియో' అంటారు. ఇలా చేయడం వల్ల మీ క్రెడిట్ స్కోర్ పెరగడమే కాకుండా.. మీరు అప్పులపై ఆధారపడటం లేదనే మంచి సంకేతం బ్యాంకులకు వెళ్తుంది.

క్రెడిట్ కార్డు అనేది బాధ్యతాయుతంగా వాడితే మీ ఆర్థిక స్థాయిని పెంచే నిచ్చెన అవుతుంది. పరిమితికి లోబడి ఖర్చు చేస్తూ, బిల్లులను సకాలంలో చెల్లిస్తేనే ఫైనాన్షియల్ క్రెడిబిలిటీ బలంగా ఉంటుంది.

RNI:APTEL/2023/87729
పెన్ సత్తా
PEN SATTA Telugu Daily

## ఎడిటోరియల్

# బెజవాడ వైసీపీకి నేతలు కావలెను..

ఉమ్మడి కృష్ణా జిల్లాలో వైసీపీ... నియోజకవర్గ సమన్వయకర్తల పనితీరు ఇప్పుడు పార్టీలోనే చర్చగా మారింది. మొత్తం 16 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా... 2024 ఎన్నికల్లో ఒక్క చోట కూడా పార్టీ బోణీ కొట్టలేదు. కూటమి పార్టీలు వంద శాతం సీట్లు గెల్చుకోగా...జిల్లాలో వైసీపీ జీరో అయింది. అయితే... అంత ఘోరమైన ఓటమి నుంచి కూడా త్వరగా కోలుకున్న పార్టీ అధిష్టానం రెండేళ్ళుగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా.. పెద్ద ఎత్తున పోరాట కార్యక్రమాలకు పిలుపునిస్తోంది. కానీ... ఉమ్మడి కృష్ణాలోని నియోజకవర్గాల ఇన్చార్జ్‌లు చాలామంది అధిష్టానం పిలుపునిచ్చిన స్థాయికి తగ్గట్టుగా స్పందించడం లేదన్నది పార్టీలో అంతర్గతంగా జరుగుతున్న చర్చ. ఈ వ్యవహారం పెద్దల దృష్టికి కూడా వెళ్ళిందట. దీంతో వివిధ నియోజకవర్గాల ఇన్చార్జ్‌లు, స్థానిక నేతల పనితీరుకు సంబంధించిన ఫీడ్
బ్యాక్ రిపోర్ట్స్ తెప్పించుకుంటున్నట్టు తెలుస్తోంది.నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల అక్రమాలకు సంబంధించి స్థానిక పార్టీ నేతలు అనుకున్న స్థాయిలో రెస్పాండ్ అవ్వటం లేదన్నది ఫ్యాన్ అధిష్టానం అభిప్రాయం. కేవలం కొన్ని నియోజకవర్గాల్లో మాత్రమే ఇన్చార్జ్‌లు అనుకున్న స్థాయిలో స్పందిస్తున్నారని, ఎక్కువ చోట్ల సైలెంట్ మోడ్‌లో ఉండటంపై ఆరా తీస్తున్నారట. ప్రధానంగా మచిలీపట్నం రాజకీయాలు గతంలో
లేనంత హాట్ హాట్ గా మారిపోయాయి. ఇక్కడ నిత్యం మంత్రి కొల్లు రవీంద్ర, మాజీ మంత్రి పేర్ని నాని వర్గాల మధ్య నువ్వా నేనా అన్నట్టు ఉంటోంది. మంత్రికి వ్యతిరేకంగా గళం విప్పుతున్నారు పేర్ని. నియోజకవర్గంలో ప్రభుత్వ విధానాల వల్ల ప్రజలకు ఇబ్బంది కలిగితే వాటిపై కూడా క్షేత్రస్థాయికి వెళ్ళి ఆందోళనకు దిగుతున్నారు. పామర్రులో ఇసుక, మట్టి దోపిడీ, పేకాట, చెరువు తవ్వకాల మీద మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ ఆందోళన చేయటంతో పాటు సోషల్ మీడియాలో కూడా ఎమ్మెల్యే తీరుపై విమర్శలు చేస్తున్నారు. పెనమలూరులో ఎమ్మెల్యే బోడె ప్రసాద్ వ్యవహారాలపై ఇన్చార్జ్ దేవభక్తుని చక్రవర్తి
నిత్యం ఆందోళనకు చేయటం ద్వారా ఎమ్మెల్యే కంట్లో నలుసుగా మారారనేది లోకల్ టాక్.అటు నందిగామలో మొండితోక బ్రదర్స్ వర్సెస్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్న విధంగా వ్యవహారం మారింది. ఈ పోరులో మొండి తోక బ్రదర్స్ పై స్థానికంగా పలు కేసులు కూడా నమోదయ్యాయి. అటు వల్లభనేని వంశీ కూడా ఎన్ని కేసులు పెడుతున్నా గన్నవరంలో ఇళ్ళ పట్టాల సమస్యకు సంబంధించి నేరుగా జిల్లా కలెక్టర్ కలిసి మరి ఫిర్యాదులు చేస్తున్నారు. మైలవరంలో ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్, ఆయన బావమరిది పోసాని కోటేశ్వర రావు నియోజకవర్గాన్ని దోచుకుంటున్నారంటూ ఆరోపిస్తున్నారు జోగి రమేష్. బూడిద, మైనింగ్,మట్టి అక్రమాలకు పాల్పడుతున్నారంటూ ధ్వజమెత్తుతున్నారాయన. వీళ్ళు తప్ప మిగతా ఎవరూ... పార్టీ ఆశించిన స్థాయిలో పని చేయడం లేదని వైసీపీ అధిష్టానం గుర్తించినట్టు తెలిసింది. ప్రధానంగా విజయవాడ నగరాన్ని పరిశీలిస్తే... ఇక్కడ నుంచి గతంలో వెలంపల్లి శ్రీనివాస్ మంత్రిగా పని చేశారు. కానీ... అధికారం కోల్పోయిన దగ్గర నుంచి ఆయన పార్టీ ఆదేశించిన కార్యక్రమాలకు మాత్రమే పరిమితం అవుతున్నారు తప్ప... నియోజకవర్గంలో పెద్దగా ప్రత్యక్ష ఆందోళనలు నిర్వహించడం లేదని నాయకులే మాట్లాడుకుంటున్నారు.విజయవాడ సెంట్రల్ నుంచి ఇన్చార్జ్‌గా ఉన్న మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు కూడా పెద్దగా నోరు విప్పని పరిస్థితి ఉందనేది లోకల్ టాక్. మల్లాది విష్ణు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ప్రతిపక్షంలో ఉన్న బోండా ఉమా సైతం ఆయన మీద పెద్దగా విమర్శలు చేయలేదన్న సంగతి గుర్తు చేసుకుంటున్నారు స్థానికులు. ఎన్నికల సమయంలో గద్దె రామ్మోహన్ పై అనేక విమర్శలు చేసిన తూర్పు నియోజకవర్గ ఇన్చార్జ్ దేవినేని అవినాష్ ఇప్పుడు జిల్లా అధ్యక్షుడు కావడంతో నియోజకవర్గం కంటే జిల్లా వ్యవహారాలపై ఫోకస్ పెడుతున్నారట. ఇక జగ్గయ్యపేటలో కొత్తగా ఇన్చార్జ్ పదవి పొందిన నాగేశ్వరరావు, తిరువూరు ఇన్చార్జ్ స్వామిదాస్ పనితీరు ఆశించిన స్థాయిలో
లేదన్నది అధిష్టానం అభిప్రాయం. వీళ్ళందరి పనితీరుకు సంబంధించి స్థానికంగా ఉన్న నియోజకవర్గాల అబ్జర్వర్ల నుంచి నివేదికలు సేకరించిన అధిష్టానం....సైలెంట్‌గా ఉన్న వాళ్ళని యాక్టివేట్ చేసేందుకు చర్యలు తీసుకోబోతున్నట్టు తెలుస్తోంది.

# సిరుల అన్నం..మిల్లెట్స్ ప్రస్తావన వచ్చినప్పుడు ఎక్స్‌పర్ట్స్ చెప్పే మాటలివె



"సూపర్ ఫుడ్, వండర్ గ్రెయిన్".. మిల్లెట్స్ ప్రస్తావన వచ్చినప్పుడు ఎక్స్‌పర్ట్స్ చెప్పే మాటలివి. "హై కార్బ్, మూడు పూటలా తింటే వెరీ డేంజర్".. ఇవి అన్నం ప్రస్తావన వచ్చినప్పుడు చెప్పే మాటలు. అయినా.. జనాలు అన్నమే ఎందుకు తింటున్నరు అంటే దీనికి చాలా కారణాలు ఉన్నయ్. హరిత విప్లవం నుంచి ప్రభుత్వ విధానాల వరకు అన్ని అన్నానికే ఓటేశాయ్?. ఇప్పుడు 'యూ' టర్న్ తీసుకుని మళ్లీ పాత పద్ధతులే మేలు అంటున్నరు ఎక్స్?పర్ట్స్?. ఒకప్పుడు పేదల ఆకలిని తీర్చిన ఈ చిరు ధాన్యాలు ఇప్పుడు వాళ్లకే దూరమైనయ్?. అందుకే వాటిని మళ్లీ అందరికీ అందుబాటులోకి తీసుకురావాలని ఐక్యరాజ్య సమితితోపాటు చాలా దేశాలు ప్రయత్నిస్తున్నయ్?. అందులో భాగంగానే అందరూ మధ్యాహ్న భోజనంగా మిల్లెట్స్? తీసుకోవాలని మన ప్రధాని నరేంద్ర మోడీ కూడా చెప్తున్నరు.
పల్లెల్లో పెద్దవాళ్లు "పండుగలు, పబ్బాలకే తెల్లన్నం తినేటోళ్లం. మిగతా రోజుల్లో తైద అంబలి, జొన్న రొట్టెలు, సామల అన్నమే దిక్కు" అని చెప్తుంటారు. తర్వాత ఆ పరిస్థితి నుంచి.. రోజూ అన్నం తిని ఎప్పుడో ఒకసారి మిల్లెట్స్? తినే పరిస్థితికి వచ్చారు. కానీ.. ఇప్పుడు మళ్లీ పాత అలవాట్లే మంచివని, మిల్లెట్స్? తినాలని న్యూట్రిషనిస్ట్?లు చెప్తున్నారు. అంతెందుకు మన ప్రధానితోపాటు ఐక్యరాజ్య సమితి కూడా 'చిరు ధాన్యాలతోనే ఆరోగ్య సిరి' అంటోంది. అసలు మిల్లెట్స్?లో ఏముంది? నిజంగానే వాటిని తినాల్సిన అవసరం ఉందా? అన్నీ తెలిసినా అన్నమే ఎందుకు తింటున్నారు?

### ఎన్విరాన్‌మెంట్‌కు మంచిది

మిల్లెట్స్? సాగు మనకే కాదు.. ఎన్విరాన్?మెంట్?కు కూడా మేలు చేస్తుందని సైంటిస్ట్?లు అంటున్నారు. "ఇప్పుడు తింటున్న ధాన్యాల దిగుబడిని పెంచడం, వాటిని చీడల నుంచి తట్టుకునే విధంగా డెవలప్? చేయడం కంటే.. వాటితోపాటు చిరు ధాన్యాలను పండించి, తినడం మంచిద"ని చెప్తున్నారు. అలా చేయడం ఎన్విరాన్?మెంట్?కు కూడా మంచిదని నిరూపించారు. 2019లో ఇండియాలో కొంత విస్తీర్ణంలో వరి సాగుకు బదులు మిల్లెట్స్? (సజ్జలు, జొన్నలు లాంటివి) వేసి, పరిశీలించారు. అప్పుడు సైంటిస్ట్?లు ఈ పంటలు వరితో పోలిస్తే తక్కువ గ్రీన్?హౌజ్? గ్యాస్?ను విడుదల చేస్తాయని, వాతావరణంలో మార్పులు రాకుండా కాపాడేందుకు ఈ పంటలు ఉపయోగపడతాయని తెలుసుకున్నారు. వరితో పోలిస్తే.. నీళ్లు, శ్రామిక శక్తి కూడా తక్కువ అవసరం అవుతాయని చెప్పారు. ఈ పంటలు పండడానికి సింథటిక్ ఎరువులు, పురుగు మందులు అవసరం లేదు. కాబట్టి కెమికల్? ఫ్రీ. దాదాపు అన్ని రకాల మిల్లెట్స్?కి పైపొర చాలా గట్టిగా ఉంటుంది. ఇవి చాలా చిన్న సైజ్?లో ఉంటాయి. అందుకే కరువు, తెగుళ్ళను, వాతావరణ పరిస్థితులను తట్టుకుంటాయి.

### ఎక్కడైనా పండుతాయి

వరి, గోధుమలతో పోలిస్తే తక్కువ టైంలో పండుతాయి. చాలా రకాల మిల్లెట్స్ 70%--%100 రోజుల్లో పండుతాయి. కానీ.. వరి, గోధుమలు పండడానికి 120%--%-150 రోజులు పడుతుంది. అంతేకాదు వరి, గోధుమలతో పోలిస్తే వీటిని పండించడానికి నీళ్ల అవసరం తక్కువే. మిల్లెట్స్? పండడానికి తక్కువలో తక్కువ 350%--%500 మిల్లీమీటర్లు వర్షపాతం అవసరం. అదే వరి, గోధుమలకు అయితే 600-%--%1,200 మిల్లీమీటర్ల వర్షం కావాలి. అంటే తక్కువ వర్షపాతం ఉండే ప్రాంతాల్లో కూడా మిల్లెట్స్? పండుతాయి. కొండ ప్రాంతాల్లో కూడా పండించొచ్చు.
కర్నాటకలోని తుంకూరుకు 70 కి.మీ దూరంలో సిరా అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్‌లో హెూండూరే గ్రామం ఉంది. ఆ గ్రామంలో కోరలె రఘు అనే రైతు ప్రతి ఏడాది వానాకాలంలో మొక్కజొన్న పండిస్తుంటాడు. ఆ ప్రాంతంలో నీటికి చాలా కరువు ఉంటుంది. ఎక్కువమంది వర్షం మీద ఆధారపడి సాగు చేస్తుంటారు. ప్రతిసారి సరిగ్గా వర్షాలు పడకపోవడంతో పంటలు సరిగా పండేవి కాదు. దాంతో కొన్నేండ్ల క్రితం రఘు అండు కొర్రల సాగు మొదలుపెట్టాడు. అప్పటి నుంచి వెనక్కి తిరిగి చూసుకోలేదు. వర్షాలు పెద్దగా పడకపోయినా మంచి దిగుబడి వస్తోంది. 2011లో మొదటిసారి ఎనిమిదిన్నర ఎకరాల్లో అండు కొర్రలు సాగు చేశాడు. అప్పుడు 80 క్వింటాళ్ల దిగుబడిని సాధించాడు. ఆ తర్వాత దిగుబడి మరింత పెరిగింది. పంటలో కొంత భాగం తోటి రైతులకు విత్తనాల కోసం అమ్ముతున్నాడు. మిగతా పంటను మార్కెట్?లో అమ్ముతున్నాడు. రఘును చూసి ఎంతోమంది రైతులు నీళు న్నా కూడా మిల్లెట్స్? సాగు చేయడానికే ఇష్టపడుతున్నారు. హెూండూరేలో ఇప్పుడు చాలామంది రైతులు అండు కొర్రలు పండిస్తున్నారు.

### ప్రపంచవ్యాప్తంగా డిమాండ్

కొన్నేండ్ల నుంచి ప్రపంచవ్యాప్తంగా మిల్లెట్స్?కి డిమాండ్? ఏర్పడింది. అందులోనూ కరోనా తర్వాత డిమాండ్? మరింత పెరిగింది. కానీ.. డిమాండ్?కు సరిపడా ప్రొడక్షన్? లేకపోవడంతో కొన్ని రకాల మిల్లెట్స్? ధరలు పెరుగుతున్నాయి. అందుకే ఈ వెలితిని భర్తీ చేసేందుకు యూఎన్?వోతో పాటు చాలా దేశాలు పనిచేస్తున్నాయి. మిల్లెట్? సాగు విస్తీర్ణం, ప్రొడక్షన్?లో మన దేశానికి 19 శాతం గ్లోబల్? షేర్ ? ఉన్నప్పటికీ దేశంలోని మొత్తం ఆహార ఉత్పత్తిలో అది చాలా తక్కువ. ప్రపంచంలో ఎక్కువగా సహారా చుట్టు పక్కల ఉన్న ఆఫ్రికన్? దేశాల్లో, ఆసియా అంతటా ఉన్న చిన్న కమతాల రైతులే వీటిని పండిస్తున్నారు. ఈ పంటలు ఫుడ్?, పశువుల మేత, బయో ఫ్యుయెల్స్?ని అందిస్తున్నాయి. ప్రస్తుతం మన దేశం ఏటా దాదాపు 170 లక్షల టన్నుల మిల్లెట్స్?ని ఉత్పత్తి చేస్తుంది. 2017%--%-18 నుండి 2020%--%-21 సంవత్సరాల్లో సగటున 11 శాతం విస్తీర్ణంలోనే మిల్లెట్స్? పండిస్తున్నారు. ఇది మొత్తం ఆహార ఉత్పత్తుల్లో కేవలం 6 శాతం మాత్రమే. అయినా.. ఆసియాలోని మిల్లెట్స్ ప్రొడక్షన్?లో? 80 శాతం ఇండియాదే. అందులోనూ రాజస్తాన్, ఉత్తరప్రదేశ్, హర్యానా, గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు ఎక్కువగా ఉత్పత్తి చేస్తున్నాయి. మన దేశం 2021 -22లో 34.32 మిలియన్ యూఎస్ డాలర్ల విలువైన మిల్లెట్స్?ని ఎగుమతి చేసింది. 2020 - 21లో 26.97 మిలియన్ డాలర్లు, 2019 -20లో 28.5 మిలియన్ డాలర్ల విలువైన మిల్లెట్స్? ఎగుమతి చేసింది. ఇండియా నుంచి ఎక్కువగా యూఏఈ, నేపాల్, సౌదీ అరేబియా, లిబియా, ఒమన్, ఈజిప్ట్, ట్యునీషియా, యెమెన్, యూకే, అమెరికాలు దిగుమతి చేసుకుంటున్నాయి. అయితే.. ఇండోనేసియా, బెల్జియం, జపాన్, జర్మనీ, మెక్సికో, ఇటలీ, యూఎస్, ఇంగ్లాండ్, బ్రెజిల్, నెదర్లాండ్స్ దేశాలు ఇతర దేశాల నుంచి మిల్లెట్స్‌ని ఎక్కువగా దిగుమతి చేసుకుంటున్నాయి.

### అందానికి కూడా..

మిల్లెట్స్‌లో విటమిన్ -సి, ఇ ఉంటాయి. ఇవి నేచురల్ సన్‌స్క్రీన్‌లుగా పనిచేస్తాయి. ఎండవల్ల స్కిన్ దెబ్బతినకుండా, డల్‌గా, డార్క్‌గా మారకుండా కాపాడతాయి. కొత్త స్కిన్ సెల్స్ పుట్టేందుకు సాయం చేస్తాయి. అంతేకాదు.. మిల్లెట్స్ స్కిన్‌ని ఎప్పుడు హైడ్రేటెడ్‌గా ఉంచుతాయి. పొడిబారకుండా కాపాడతాయి. యాంటీ ఏజింగ్‌కు కూడా బాగా పనికొస్తాయి. వయసు మీద పడిందనడానికి సూచనలు.. నల్ల మచ్చలు, మొటిమలు, ముడతలు. అవి రాకుండా మిల్లెట్స్ స్కిన్‌ని కాపాడతాయి. రోజూ మిల్లెట్స్ తింటే జుట్టుకు కూడా బలం. జుట్టు రాలే సమస్య తగ్గుతుంది. ఇవి తలపై బ్లడ్ సర్క్యులేషన్‌ని పెంచుతాయి. దాని వల్ల జుట్టు వేగంగా పెరుగుతుంది.

### కొన్నేండ్ల నుంచి..

ఇప్పటికే కొన్నేండ్ల నుంచి మిల్లెట్స్?కు డిమాండ్? పెరుగుతూ వస్తోంది. కాకపోతే.. ఇదివరకు పల్లెల్లో ప్రజలే ఎక్కువగా వీటిని తినేవాళ్లు. ఇప్పుడు సిటీల్లో ఉండే ప్రజలు తినడానికి ఇష్టపడుతున్నారు. ఎందుకంటే.. ఇదివరకు ఇవి బియ్యం కంటే తక్కువ ధరకు దొరికేవి. కానీ.. ఇప్పుడు సాగు విస్తీర్ణం తగ్గడం వల్ల దాదాపు చాలా రకాల మిల్లెట్స్? బియ్యం కంటే చాలా ఎక్కువ రేటు ఉన్నాయి. అందుకే ఆదాయం ఎక్కువగా ఉన్నవాళ్లే వీటిని తింటున్నారు. సాగు విస్తీర్ణం పెరిగి, ప్రొడక్షన్? పెరిగితే.. బియ్యం కంటే తక్కువ ధరకు దొరికే అవకాశం ఉంది. గతంతో పోలిస్తే వీటికి మార్కెట్ కూడా బాగానే ఉంది. కొన్ని కంపెనీలు ఇప్పుడు ట్రెండ్? ఫాలో అవుతూ... రకరకాలుగా మార్కెట్ చేస్తున్నారు. ఉదాహరణకు బాజ్రా ఫ్లేక్స్, జొవార్ ఫ్లేక్స్, జొన్న పిండితో చేసిన పాన్‌కేక్ మిక్స్, రాగి, జోవర్ దోస మిక్స్, రాగితో చేసిన డెజర్ట్ మిక్స్ లాంటివి మార్కెట్?లో ఉన్నాయి. అందులోనూ కొన్ని బ్రాండ్‌లు "క్లీన్ లేబుల్ సర్టిఫికెట్", "వంద శాతం హెూల్‌గ్రెయిన్ సర్టిఫికెట్" తీసుకుని ప్రొడక్ట్స్‌ని మార్కెట్‌లోకి తెస్తున్నాయి.

### లాభాలెన్నో..

ప్రకృతి మనకు ప్రసాదించిన గొప్ప కానుకలు మిల్లెట్స్?. కానీ.. మనలో చాలామంది వాటిని పట్టించుకోవడంలేదు. అవి మన బాడీకి అనేక రకాల రోగాలను ఎదుర్కోవడంలో సాయం చేస్తాయి.

### అవసరమా?

మిల్లెట్స్? సాగును పెంచాల్సిన అవసరం ప్రపంచానికి ఎంతగానో ఉంది. ఎందుకంటే.. కొన్నేండ్ల నుంచి ప్రకృతి విపత్తులు ప్రపంచాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. గ్లోబల్? వార్మింగ్?, పెరుగుతున్న నీటి కొరత, తక్కువ సాగు భూమి, ఎక్కువ జనాభా లాంటి ప్రస్తుత పరిస్థితుల్లో ఇండియా... మిల్లెట్స్? సాగు తప్పనిసరిగా చేయాలని చెప్తున్నారు సైంటిస్ట్?లు. పైగా మన జనాభాలో 14 శాతం మంది పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. ఈ సమస్యను తీర్చే శక్తి మిల్లెట్స్?కు ఉందని ఎక్స్?పర్ట్స్? చెప్తున్నారు. మిల్లెట్స్? తినడం ఇండియన్స్?కి కొత్తేమీ కాదు. హరిత విప్లవానికి ముందు అందరూ ఇవే తిన్నారు. పైగా వీటితో అనేక రకాల సంప్రదాయ వంటకాలు చేసుకోవచ్చు. అంతెందుకు వీటితో రెడీ టు కుక్?, రెడీ టు ఈట్? ఫుడ్స్? కూడా అందుబాటులోకి తీసుకురావొచ్చు.

### మన దగ్గర పండించేవి...

ప్రపంచవ్యాప్తంగా ప్రాంతీయంగా పండే అనేక రకాల మిల్లెట్స్ ఉన్నాయి. మన దగ్గర మాత్రం ఎక్కువగా జొన్నలు (జొవార్), సజ్జలు (పెర్ల్ మిల్లెట్), రాగులు(ఫింగర్ మిల్లెట్), లిటిల్ మిల్లెట్ (చామలు), ఫాక్స్‌టైల్ మిల్లెట్ (కొర్రలు), ప్రోసో మిల్లెట్ (వరిగెలు), బార్న్యార్డ్ మిల్లెట్ (ఊదలు), కోడో మిల్లెట్(అరికలు) పండిస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్?లో వీటి రేట్లు కూడా ఎక్కువగానే ఉన్నాయి. జొన్నలు, సజ్జలు, రాగుల రేట్లు కూడా పెరుగుతూ వస్తున్నాయి. 2017 - 18లో జొన్నల కనీస మద్దతు రేటు 1,725 రూపాయలు ఉండేది. 2022 - 23కి 2,990 రూపాయలకు పెరిగింది. అలాగే సజ్జల రేటు 1,425 నుంచి 2,350కి, రాగుల రేటు 1,900 నుంచి 3,578కి పెరిగాయి.

### మిల్లెట్ మిషన్

మిల్లెట్స్ సాగు విస్తీర్ణం, వినియోగం పెంచాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేస్తోంది. అందులో భాగంగానే మిల్లెట్స్ సాగును ప్రోత్సహిస్తోంది. మిల్లెట్స్? ప్రమోషన్ కోసం దేశంలోని కొన్ని సిటీల్లో మిల్లెట్ ఎక్స్‌పోలను ఏర్పాటు చేస్తున్నారు. తంజావూరులో ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫ్ మిల్లెట్ ప్రాసెసింగ్ (ఐఎస్ఎంపీ)ని ఏర్పాటు చేసే ఆలోచన కూడా ఉంది. మిల్లెట్ మిషన్‌లో భాగంగా ఇండియాని గ్లోబల్ మిల్లెట్స్ హబ్‌గా మార్చాలని ప్రధానమంత్రి పిలుపునిచ్చారు. అంతేకాదు.. గతేడాది డిసెంబర్‌లో పార్లమెంట్‌లోని అఖిల పక్ష ఎంపీలకు మిల్లెట్స్ ఫుడ్‌తో లంచ్ ఏర్పాటు చేశారు. ఈ ఏడాది జరిగే జీ%--% 20 సదస్సులో కూడా అన్ని రకాల ఫుడ్ వెరైటీలను మిల్లెట్స్?తోనే వండుతామని కేంద్ర మంత్రి జై శంకర్? చెప్పారు.

### బడ్జెట్‌లో

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2023%--%24 వార్షిక బడ్జెట్ ప్రసంగంలో ముఖ్యంగా వ్యవసాయం, రైతుల కోసం కొన్ని పథకాలను ప్రస్తావించారు. అందులో దేశ వ్యాప్తంగా రైతులను ఎట్రాక్ట్ చేసిన పథకం 'శ్రీ అన్న యోజన'. మిల్లెట్స్ సాగు విస్తీర్ణం, వాడకాన్ని ప్రోత్సహించేందుకు ఈ స్కీంని తీసుకొచ్చారు. ప్రసంగంలో మిల్లెట్స్‌ని 'శ్రీ అన్న' అన్నారు. అలా పలకడం వెనక ఉన్న కారణాన్ని తర్వాత మోదీ కర్నాటకలో ఒక బహిరంగ ర్యాలీలో చెప్పారు. కర్నాటకతోపాటు సౌత్ ఇండియాలోని కొన్ని ప్రాంతాల్లో మిల్లెట్స్?ని 'సిరి ధాన్యం' అని పిలుస్తారు. దాన్ని వ్యవహారికంలో 'శ్రీ ధాన్యం' కూడా అంటారు. అందుకే మిల్లెట్స్?ని 'శ్రీ అన్న' అని పిలుస్తున్నారు. అంతేకాదు 'శ్రీ అన్న' అంటే అన్ని ఆహార ధాన్యాల్లో అత్యుత్తమమైనది అనే అర్థం కూడా ఉందన్నారు. మిల్లెట్స్? రుచిగా ఉండడంతో పాటు వాటిలో పోషకాలు పుష్కలంగా ఉండడం వల్ల కర్ణాటకలో 'శ్రీ ధాన్యం' అని పిలుస్తున్నారని వ్యవసాయ నిపుణులు అంటున్నారు.

### ఎన్నికల మేనిఫెస్టోలో

సెంట్రల్? గవర్నమెంట్ మిల్లెట్ మిషన్ తీసుకొచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వాలు కూడా మిల్లెట్స్ సాగు, వాడకాన్ని ప్రోత్సహిస్తున్నాయి. కర్నాటకలో ఈ మధ్య జరిగిన ఎన్నికలప్పుడు బీజేపీ పార్టీ తన మేనిఫెస్టో విడుదల చేసింది. అందులో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ప్రతి కుటుంబానికి ప్రతి నెలా 5 కిలోల బియ్యంతో పాటు 5 కిలోల మిల్లెట్స్? అందిస్తామని చెప్పారు.

### ాయుధ బలగాలకు మిల్లెట్స్

కేంద్ర సాయుధ పోలీసు బలగాలు (సెంట్రల్ ఆర్మ్‌డ్‌పోలీస్ ఫోర్స్), జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం (నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్)కు పెట్టే భోజనంలో 30శాతం మిల్లెట్స్ అందించాలని కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ ఈ మధ్యే నిర్ణయం తీసుకుంది. అందుకోసం మిల్లెట్ బేస్డ్ మెనూను రెడీ చేయాలని బలగాలకు చెప్పింది.

### యూపీలో ప్రత్యేక పథకం

ఉత్తరప్రదేశ్ గవర్నమెంట్ కూడా మిల్లెట్స్‌ని ప్రోత్సహించేందుకు ప్రత్యేకంగా ఒక పథకాన్ని తీసుకొచ్చింది. "ఉత్తరప్రదేశ్ మిల్లెట్స్ రివైవల్ ప్రోగ్రామ్"లో భాగంగా రాష్ట్రంలోని 75 జిల్లాల్లో రైతులకు ప్రతి సంవత్సరం మిల్లెట్స్? విత్తనాల మినీ కిట్‌ను ఫ్రీగా ఇస్తారు. ఈ ఏడాది మొదలైన ఈ పథకం నాలుగేండ్ల వరకు కొనసాగుతుంది. అంతేకాకుండా ప్రాసెసింగ్, ప్యాకింగ్, మార్కెటింగ్ సౌకర్యాలు కల్పిస్తారు.

# దిల్లీ గెలుపు బాట

## రాజస్థాన్‌పై 226 పరుగుల ఛేదన
## అదరగొట్టిన రాహుల్, నిశాంక
## పరాగ్, ఫెరీరా మెరుపులు వృథా

**ఒక మ్యాచ్‌లో సన్‌రైజర్స్ బ్యాటర్ల దెబ్బకు బెంబేలెత్తింది. మరో మ్యాచ్‌లో పంజాబ్‌పై 264 పరుగులు చేసినా ఓటమి తప్పలేదు. ఇంకో పోరులో బెంగళూరు మీద దారుణమైన ప్రదర్శనతో 75 పరుగులకే కుప్పకూలి ఓటమి కొనితెచ్చుకుంది. ఇలా హ్యాట్రిక్ ఓటములతో ప్లేఆఫ్స్ రేసులో వెనుకబడ్డ దిల్లీ క్యాపిటల్స్.. మళ్లీ గెలుపు బాట పట్టింది. రాజస్థాన్ రాయల్స్ 226 భారీ లక్ష్యాన్ని నిలిపినా వెరవని డీసీ.. ఓపెనర్లు కేఎల్ రాహుల్, నిశాంక మెరుపులతో అలవోకగా విజయాన్నందుకుంది. రియాన్ పరాగ్ ఎట్టకేలకు ఫామ్ అందుకుని కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడినా రాజస్థాన్‌ను గెలిపించలేకపోయాడు.**



ఐపీఎల్-19లో హ్యాట్రిక్ ఓటముల తర్వాత దిల్లీ క్యాపిటల్స్ అత్యావశ్యక విజయాన్నందుకుంది. శుక్రవారం ఆ జట్టు 7 వికెట్ల తేడాతో రాజస్థాన్ రాయల్స్‌ను ఓడించింది. ఓపెనర్లు కేఎల్ రాహుల్ (75; 40 బంతుల్లో 6x4, 5x6), నిశాంక (62; 33 బంతుల్లో 6x4, 3x6)తో పాటు నితీశ్ రాణా (33; 17 బంతుల్లో 3x4, 2x6) మెరుపులు మెరిపించడంతో 226 పరుగుల లక్ష్యాన్ని డీసీ.. 19.1 ఓవర్లలో 3 వికెట్లే కోల్పోయి ఛేదించింది. మొదట రాజస్థాన్ 6 వికెట్లకు 225 పరుగులు చేసింది. పరాగ్ (90; 50 బంతుల్లో 8x4, 5x6), ఫెరీరా (47 నాటౌట్; 14 బంతుల్లో 2x4, 6x6) విధ్వంసక ఇన్నింగ్స్‌లు ఆడారు. సీజన్లో తొలి మ్యాచ్ ఆడిన మిచెల్ స్టార్క్ (3/40) సత్తా చాటాడు. దిల్లీకి 9 మ్యాచ్‌ల్లో ఇది నాలుగో విజయం కాగా.. పదో మ్యాచ్ ఆడిన రాజస్థాన్ నాలుగో ఓటమిని ఖాతాలో వేసుకుంది.

ఇద్దరే తేల్చేశారు: గత మ్యాచ్‌లో 75 పరుగులకే కుప్పకూలిన దిల్లీ.. ఈ పోరులో 226 పరుగుల లక్ష్యం ముందున్నా ఏమాత్రం తడబడలేదు. ఓపెనర్లు నిశాంక, రాహుల్ శతక భాగస్వామ్యం నమోదు చేయడంతో ఆ జట్టు విజయానికి బలమైన పునాది పడింది. వరుస వైఫల్యాల నుంచి బయటపడుతూ నిశాంక ఈ మ్యాచ్‌లో విలువైన ఇన్నింగ్స్ ఆడాడు. అవతలి ఎండ్ నుంచి రాహుల్ సహకరిస్తుండగా.. అతను చెలరేగిపోయాడు. ఆర్చర్, బర్గర్ లాంటి మేటి బౌలర్ల బౌలింగ్‌లో భారీ షాట్లు ఆడుతూ 23 బంతుల్లోనే నిశాంక అర్ధశతకం బాదేశాడు. పవర్‌ప్లేలో దిల్లీ 70/0తో నిలిచింది. 8 ఓవర్లు ముగిసేసరికి 26 పరుగులే చేసిన రాహుల్‌కు.. రవి బిష్ణోయ్ వేసిన తర్వాతి ఓవర్లో ఒక ఫోర్, రెండు సిక్సర్లతో రెచ్చిపోయాడు. తర్వాతి ఓవర్లో జడేజా.. నిశాంకను ఔట్ చేసినా దిల్లీకి ఇబ్బంది లేకపోయింది. అప్పటికే టాప్ గేర్‌లోకి వచ్చేసిన రాహుల్.. నితీశ్ రాణా తోడవడంతో డీసీ లక్ష్యం దిశగా పరుగులు పెట్టింది. తొలి వికెట్‌కు నిశాంకతో 57 బంతుల్లో 110 పరుగులు జోడించిన రాహుల్.. రెండో వికెట్‌కు రాణాతో 30 బంతుల్లో 61 పరుగులు జత చేశాడు. 14 ఓవర్లకు దిల్లీ 166/1తో తిరుగులేని స్థితిలో నిలిచింది. వరుస ఓవర్లలో రాణా, రాహుల్ ఔటవడంతో రాయల్స్‌కు విజయం మీద కాస్త ఆశలు రేగినా.. అశుతోష్ (25 నాటౌట్), ట్రిస్టన్ స్టబ్స్ (18 నాటౌట్) ఆ జట్టుకు అవకాశమివ్వకుండా డీసీ విజయాన్ని పూర్తి చేశారు.

కెప్టెన్ నిలిచాడు: మొదట టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన రాజస్థాన్‌కు ఆరంభంలో షాక్ మీద షాక్ తగిలినప్పటికీ.. పుంజుకుని భారీ స్కోరు సాధించింది. ఈ సీజన్లో నిలకడగా రాణిస్తూ రాయల్స్ బ్యాటింగ్‌కు వెన్నెముకలా నిలుస్తున్న యశస్వి జైస్వాల్, వైభవ్ సూర్యవంశీ ఈ మ్యాచ్‌లో విఫలం కాగా.. పేలవ ఫామ్ నుంచి బయటపడుతూ సూపర్ ఇన్నింగ్స్ ఆడిన కెప్టెన్ పరాగ్, ఆఖర్లో విధ్వంసక ఇన్నింగ్స్ ఆడిన ఫెరీరా జట్టుకు భారీ స్కోరు సాధించి పెట్టారు. గాయం వల్ల ఇప్పటిదాకా అందుబాటులో లేని స్టార్క్.. శుక్రవారం మైదానంలో అడుగుపెట్టగానే తన ప్రభావాన్ని చూపించాడు. తొలి బంతికే సిక్సర్ బాది స్టార్క్‌కు స్వాగతం పలికిన యశస్వి (6).. మూడో బంతికి అతడికే రిటర్న్ క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ప్రమాదకర వైభవ్ సూర్యవంశీ (4)ని మరో విదేశీ పేసర్ జేమీసన్ బౌల్డ్ చేశాడు. 12 పరుగులకే ఓపెనర్ల వికెట్లు కోల్పోయిన రాయల్స్‌కు ఇక కష్టమే అనుకుంటే.. ఆ జట్టు త్వరగానే పుంజుకుంది.

# శివమ్ మావి స్థానంలో.. ఆర్ఎస్ అంబరీష్‌కు సన్‌రైజర్స్ ఛాన్స్

సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులోకి కొత్త ప్లేయర్ వచ్చాడు. గాయంతో వైదొలగిన శివమ్ మావి స్థానంలో ఆర్ఎస్ అంబరీష్‌ను ఎస్ఆర్‌హెచ్ తీసుకుంది. గత మినీ వేలంలో మావిని రూ.75 లక్షలకు సన్‌రైజర్స్ తీసుకుంది. కానీ, అతడు గజ్జల్లో గాయం కారణంగా లీగ్‌కు దూరమయ్యాడు. దీంతో అంబరీష్‌ను రీప్లేస్ చేసుకుంది.

**ఐపీఎల్ 2026.. కాంట్రవర్సీలకు కొదవేం లేదు గురూ!**

మీడియం పేస్ ఆల్‌రౌండర్ అయిన అంబరీష్ అండర్ -19 వరల్డ్ కప్ 2026 విన్నింగ్ జట్టులో సభ్యుడు. ఆ టోర్నీలో 11 వికెట్లు తీసి సత్తా చాటాడు. భారత్ తరఫున రెండో అత్యధిక వికెట్ టేకింగ్ బౌలర్. ఈ 18 ఏళ్ల కుర్రాడు కుడిచేతితో బౌలింగ్ చేస్తాడు. ఎడమ చేతివాటం బ్యాటర్ కావడం గమనార్హం. తమిళనాడుకు చెందిన అంబరీష్‌కు ఫైనల్ ఎ×లో అవకాశం వచ్చినా ఆశ్చర్యపోనక్లర్లేదు. ఎందుకంటే ఇప్పటికే ప్రఫుల్ హింగే, సకిబ్ వంటి కుర్రాళ్లకు సన్‌రైజర్స్ ఛాన్స్ ఇచ్చింది.




ప్రస్తుతం పాయింట్ల పట్టికలో హైదరాబాద్ (12 పాయింట్లు) తొమ్మిది మ్యాచుల్లో ఆరు విజయాలు నమోదు చేసి మూడో స్థానంలో కొనసాగుతోంది. ఇంకా ఐదు మ్యాచులు ఆడాల్సి ఉంది. మే 3వ తేదీన ఉప్పల్ వేదికగా కోల్‌కతా నైట్‌రైడర్స్ తలపడనుంది.

## థామస్ కప్.. సెమీఫైనల్‌కు దూసుకెళ్లిన భారత పురుషుల జట్టు



ప్రతిష్ఠాత్మక థామస్ కప్ పోటీల్లో భారత పురుషుల జట్టు సెమీఫైనల్‌కు చేరుకుంది. శుక్రవారం క్వార్టర్ ఫైనల్లో పటిష్ఠమైన చైనీస్ తైపీతో భారత్ తలపడి వరుసగా 3 సెట్లలో.. 3-0 తేడాతో విజయం సాధించింది. రెండో సింగిల్స్‌లో భారత్ క్రీడాకారుడు ఆయుష్ శెట్టి.. ప్రపంచ నంబర్ 8 లిన్ చున్-యిపై 21-16, 21-17 తేడాతో గెలుపొందాడు. అంతకు ముందు జరిగిన సింగిల్స్‌లో లక్ష్యసేన్ చైనీస్ తైపీకి చెందిన చౌ టియెన్ చెన్‌ను 18-21, 22-20, 21-17 తేడాతో ఓడించాడు. డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్‌శెట్టి.. చియు హ్సియాంగ్ చిహ్- వాంగ్ చి-లిన్‌లను 23-21, 19-21, 21-12 తేడాతో ఓడించారు.



నేహా శర్మ చిక్ మరియు సొగసైన స్టైల్ స్టేట్‌మెంట్‌లో స్టన్స్

# రౌడీ జనార్ధన కోసం భారీ యాక్షన్ సీక్వెన్స్!



రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ నటిస్తున్న భారీ మాసీవ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ -రౌడీ జనార్ధన-. రవి కిరణ్ కోలా దర్శకత్వం వహిస్తున్నాడు. దిల్ రాజు అత్యంత భారీ స్థాయిలో నిర్మిస్తున్న ఈ మూవీ షూటింగ్ శర వేగంగా జరుగుతోంది. కీర్తి సురేష్ తొలి సారి విజయ్‌కి జోడీగా నటిస్తుండటం, విజయ్ ఫస్ట్ టైమ్ పక్కా మాస్ క్యారెక్టర్ చేస్తుండటంతో ఈ మూవీపై అంచనాలు భారీగానే ఉన్నాయి. ఉత్తరాంధ్ర నేపథ్యంలో సాగే ఈ సినిమాలో విజయ్ దేవరకొండ పలికే తూర్పు గోదావరి యాస ప్రధాన హైలైట్‌గా నిలవనుంది. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టైటిల్ గ్లింప్స్ అంచనాల్ని పెంచేసింది. 80వ దశకంలో సాగే పొలిటికల్ యాక్షన్ డ్రామా ఇది. ఇందు కోసం డిఫరెంట్ మేకోవర్‌తో విజయ్ దేవరకొండ నటిస్తున్నాడు. టీజర్‌లో రౌడీ పాత్రలో విజయ్ సరికొత్తగా కనిపించిన తీరు అభిమానుల్ని, సినీ లవర్స్‌ని విశేషంగా ఆకట్టుకుంటూ సినిమాపై అంచనాల్ని పెంచేసింది.

రాయలసీమ ప్రాంతంలో జరిగిన ఓ పొలిటికల్ ఎమోషనల్ పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా దర్శకుడు రవి కిరణ్ కోలా దీన్ని తెరకెక్కిస్తున్నాడు. విజయ్‌తో బ్లాక్ బస్టర్ హిట్‌ని అందించాలనే పట్టుదలతో దిల్ రాజు ఈ మూవీని ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. మే చివర్లో రామోజీ ఫిల్మ్ సిటీలో కొత్త షెడ్యూల్‌ని ప్రారంభించి సాంగ్‌తో పాటు భారీ యాక్షన్ సీక్వెన్స్‌ని పూర్తి చేయాలని టీమ్ ప్లాన్ చేస్తోంది. ఈ మూవీకి ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ అత్యంత కీలకంగా నిలుస్తుందని ఇన్ సైడ్ టాక్. ఈ ఎపిసోడ్‌లో విజయ్ దేవరకొండ ఫుల్ యాక్షన్ మోడ్‌లో కనిపించి కేక పెట్టిస్తాడని తెలుస్తోంది. రౌడీలకే రౌడీగా విజయ్ దేవరకొండ నటిస్తున్న సినిమా కావడం, ఇందులో మునుపెన్నడూ లేనంతగా మాస్ క్యారెక్టర్‌లో విజయ్ దేవరకొండ నటిస్తుండటంతో అభిమానులు, సినీ లవర్స్ ఈ సినిమా కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. శరవేగంగా షూటింగ్‌ని పూర్తి చేసి ఇదే ఏడాది డిసెంబర్‌లో సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. గత కొంత కాలంగా వరుస ఫ్లాపుల్లో ఉంటూ తనదైన మార్కుని కోల్పోయిన విజయ్ దేవరకొండ ఈ మూవీతో స్ట్రాంగ్ కమ్ బ్యాక్ ఇవ్వాలని బలంగా కోరుకుంటున్నాడు. అందుకే ప్రతి విషయంలోనూ చాలా జాగ్రత్తలు తీసుకుంటూ ఈ సినిమా చేస్తున్నాడట. ఈ విషయాన్ని ఆ మధ్య విడుదల చేసిన టైటిల్ గ్లింప్స్‌తో ఫుల్ క్లారిటీ ఇచ్చేయడంతో మళ్లీ రౌడీ రైజింగ్ అవ్వబోతున్నాడని ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు.

PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com